JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 04-08-2026
Medchal - Malkajgiri । Tuesday 04-08-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 64
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 64 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com


## ప్రశాంత్ కిషోర్ ఘనవిజయం..!

- కుక్కను దించినా గెలుస్తామన్న బీజేపీకి భారీ షాక్..!
- మూడు దశాబ్దాల పాటు నిలిచిన ఆ కోట కేవలం 30 రోజుల్లోనే కూలిపోయింది



**జయభేరి, బీహార్ :**

ఈ ఏడాది బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను బరిలోకి దిగకుండా జన్ సురాజ్ పార్టీ తరపున అభ్యర్థులను బరిలోకి దించి ఓటమిపాలైన జన్ సురాజ్ పార్టీ అధినేత, ఒకప్పటి రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్.. తాజాగా బంకీపూర్ సీటులో జరిగిన ఉపఎన్నికల్లో మాత్రం పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఇవాళ జరిగిన బంకీపూర్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో ఆరంభం నుంచీ అధిక్యం కొనసాగించిన ప్రశాంత్ కిషోర్.. బీజేపీ అభ్యర్దిని చిత్తుగా ఓడించారు. బంకీపూర్ సీటుకు జరిగిన ఉపఎన్నిక కౌంటింగ్ లో రౌండ్ రౌండ్ కూ ఆధిక్యం పెంచుకుంటూ పోయిన ప్రశాంత్ కిషోర్.. చివరికి తన సమీప ప్రత్యర్ధి, బీజేపీ అభ్యర్ధిని 18953 ఓట్ల తేడాతో ఓడించి ఘన విజయం అందుకున్నారు. బీజేపీ ప్రశాంత్ కిషోర్ గెలుపును అంగీకరించింది. తాము ప్రజల తీర్పును గౌరవిస్తామని, బీజేపీ ఎల్లప్పుడూ ప్రజాస్వామ్య ...మిగతాది 2 లో

## ఇక సిద్ధం అయిపోండి

- ఆగస్టు 5 - కేంద్రం సంచలన నిర్ణయం..!?



**జయభేరి, న్యూఢిల్లీ:**

ఆగస్టు 5.. ప్రధాని మోదీ పాలనలో ఈ రోజుకు ఒక ప్రత్యేకత.. సెంటిమెంట్ ఉంది. ఎన్నో సంచలన నిర్ణయాలకు ఇదే తేదీ న జరిగాయి. మరో రెండు రోజుల్లో ఇదే తేదీ రానుంది. దేశ రాజకీయాల్లోనూ కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. అటు ఢిల్లీలో కేంద్రంలోని ముఖ్యులు కీలక మంత్రాంగం కొనసాగిస్తున్నాయి. మరో వైపు పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. మరో సంచలన నిర్ణయం దిశగా కేంద్రం సమాయత్తం అవుతు న్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో.. ఏం జరుగుతోంది.. కేంద్ర నిర్ణయం ఏంటనే ఉత్కంఠ పెరుగుతోంది. కేంద్రంలో కీలక పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. ఆగస్టు 5 న మరో సంచలనం ...మిగతాది 2 లో




- అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు: సీపీ సజ్జనార్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణా రాష్ట్రంలో మళ్ళీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక తాజాగా హైదరాబాద్ నగరంలో వర్షాలపై వాతావరణ కేంద్రం కీలక అలెర్ట్ ఇచ్చిందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. నేడు రాత్రి హైదరాబాద్ నగర వ్యాప్తంగా సోమవారం రాత్రి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక జారీ చేసింది. వర్షంతో ప్రజలకు కీలక సూచనలు చేసిన సీపీ సజ్జనార్ ఈ నేపథ్యంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. రాత్రికి భారీ వర్షం కురవనున్న క్రమంలో నగరవాసులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప బయటకు వెళ్లొద్దు అని, అనవసర ప్రయాణాలు చేయవద్దని సలహా ఇచ్చారు. నగరవాసులు ఇళ్ల నుంచి బయటకు రావద్దన్న ...మిగతాది 2 లో





2 లో

## ఉజ్జయినీ మహాకాళి క్రోధాగ్ని

- రంగంలో కోపంతో ఊగిపోతూ భవిష్యవాణి వినిపించిన మాతంగి
- సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువల పతనం
- ఆరు నెలల్లో విగ్రహ ప్రతిష్ట చేయకపోతే ప్రాణనష్టం తప్పదు

### క్రోధంతో వచ్చాను సంతోషంతో కాదు

- భయం పుట్టించిన భవిష్యవాణి...
- నేనెందుకు మీకు సమాధానం చెప్పాలి?
- రంగం కార్యక్రమంలో అమ్మవారిని పూనిన స్వర్ణలత ఆగ్రహ ఆవేశాలు...
- దోసెడంత మంచి చేస్తే గోరంత కూడా నాకు సంతోషం కలిగించలేదు..
- అగ్నికి బలియే వాళ్ళు వరదల్లో కొట్టుకుపోయే వాళ్ళు కొట్టుకుపోని..
- ఆరు నెలలు సమయం ఇస్తున్న నా విగ్రహ ప్రతిష్టాపన చేయాల్సిందే...
- అడ్డు వచ్చిన వారిని కాలితో తొక్కిపడేస్తా..

**జయభేరి, సికింద్రాబాద్ :**

సికింద్రాబాద్ లష్కర్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరలో కీలక ఘట్టం 'రంగం'. కొద్దిసేపటి కిందటే ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఆలయం ఆవరణలో మట్టి కుండపై నిలబడి జోగిని మాతంగి స్వర్ణలత తన భవిష్యవాణిని వినిపించారు. ఈ వేడుకలను తిలకించడానికి వచ్చిన వేలాదిమంది భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ ఏడాది భవిష్యవాణి వినిపిస్తూ మాతంగి స్వర్ణలత ప్రజలకు, ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కుంభవృష్టి ఉంటుందని, అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని అన్నారు. ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలే కాకుండా, ఊహించని రీతిలో అగ్ని ప్రమాదాలు సంభవించే ముప్పు ఉందని పేర్కొన్నారు. వరద ఉధృతి పెరిగి జనాలు కొట్టుకుపోయే ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ప్రాణనష్టం భారీగా ఉంటుందని అన్నారు. సమాజంలో మానవ సంబంధాలు, నైతిక విలువల పతనంపై భవిష్యవాణిలో తీవ్ర అసంతృప్తిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కాలంలో మనుషులు వావివరుసలు లేకుండా ఘోరాలకు పాల్పడుతున్నారని, ఇటువంటి అకృత్యాలకు ఒడిగడుతున్న వారిని తాను ఎంతమాత్రం వదిలిపెట్టనని, పాదాల కింద నలిపేస్తానని హెచ్చరించారు. తనకు సంతోషం లేకుండా చేస్తున్నారని అమ్మవారి రూపంలో ఆవేదన చెందారు. తాను చెప్పింది ఏదీ ఆచరించట్లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్లో అహంకారం ఎక్కువ అవుతోందని స్వర్ణలత ఆక్షేపించారు. దీన్ని తగ్గించుకుంటేనే బాగుపడతారని, ఈ సంవత్సరం ఎంతో బాధపెట్టారని, కంటతడి పెట్టించారని అన్నారు. ఆరు నెలల్లో విగ్రహ ప్రతిష్ట చేయకపోతే ప్రాణనష్టం తప్పదని అమ్మవారి రూపంలో మాతంగి స్వర్ణలత తేల్చి చెప్పారు. ఇక్కడికి సంతోషంగా రాలేదని, మితిమీరిన క్రోధంతో వచ్చానని చెప్పారు. విగ్రహం ప్రతిష్ట చేస్తానని మాట ఇచ్చి తప్పారని, ఏ ఆపద వచ్చినా, ప్రమాదం వచ్చినా కంటి రెప్పల్లా కాపాడుతున్నప్పటికీ.. భక్తులు చేసే చర్యలు ఆగ్రహాన్ని తెప్పిస్తోందని అన్నారు. భక్తులు సమర్పించే నైవేద్యాలు, పూజలను అంగీకరిస్తున్నానని చెప్తూనే, ఆలయంలో తగిన నిబంధనలు పాటించాలని ఆదేశించారు. లష్కర్ బోనాల పండగలో రంగం కార్యక్రమానికి తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ అమ్మవారి ప్రతిరూపంగా జోగిని పలికే ప్రతి పలుకు నిజమవుతుందని భక్తుల విశ్వాసం. ఈసారి కుంభవృష్టి వర్షాలు, ప్రాణనష్టం కలిగించే వరదలు, అగ్నిప్రమాదాల గురించి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో, ఉజ్జయిని మహాకాళితో పాటు ఇతర అమ్మవార్ల పూజల విషయంలో భక్తులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటారనేది వేచి చూడాలి.

## ఛార్జీల మాఫీ.. వడ్డీ రేటు తగ్గింపు..!

- డ్వాక్రా మహిళలకు మరో గుడ్ న్యూస్..!
- గ్రామీణ బ్యాంకుల్లో ఇక పై రుణాలు మరింత సులభతరం



**జయభేరి, విజయవాడ, ఆగస్టు 3 :**

ఏపీలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. డ్వాక్రా సంఘాల ద్వారా ప్రభుత్వం నుంచి సాయం పొందుతున్న మహిళలకు మరింత లబ్ధి కలిగే విధంగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ...మిగతాది 2 లో



2 లో

## ఛార్జీషీట్ ఆ సూసైడ్ నోట్

- జాబ్ క్యాలెండర్ అంశాల్లో ప్రభుత్వం పై మండిపడ్డారు
- యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్లను తీసుకువచ్చి బిల్లప్పులు కొట్టారని ఎద్దేవా
- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు..!!

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

- అమెరికాలో తెలంగాణకు పెట్టుబడుల పిలుపు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**జయభేరి, బాల్టిమోర్ (అమెరికా):**

అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ATA) 19వ జాతీయ మహాసభల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రవాస భారతీయులకు మాతృభూమికి రుణం తీర్చుకునే సమయం వచ్చిందని పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి.. ప్రపంచ అభివృద్ధి చెందిన దేశాలకు పోటీగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సింగిల్ విండో విధానం ద్వారా అన్ని అనుమతులను వేగంగా మంజూరు చేసి, ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రవాస భారతీయులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ...మిగతాది 2 లో

## కొత్త పెన్షన్లు అందేది వీరికే..

- జాబితా సిద్ధం - పంపిణీ మార్గదర్శకాలు..!!



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త పెన్షన్ల పంపిణీ మార్గదర్శకాలు ఖరారయ్యాయి. సీఎం రేవంత్ ఇప్పటికే కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆగస్టు 15 నుంచి చేయూత పథకం కింద కొత్త పింఛన్లు అందించనుంది. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులలో అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయాలని డిసైడ్ అయ్యారు. దాదాపు పది లక్షల మందికి కొత్త పెన్షన్ల కోసం రూ 2,500 కోట్ల మేర ప్రభుత్వం పైన భారం పడుతుందని లెక్కలు తేల్చారు. తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్ల పంపిణీకి రంగం సిద్ధమైంది. కుల గణన లెక్కల మేర తేల్చిన అర్హులకు అనుగుణంగా కొత్త లబ్దిదారులను ఖరారు చేస్తున్నారు. కొత్తగా తలసేమియా, సికిల్ సెల్ ఎనిమియా బాధితులకు కూడా పింఛన్లు అందిచాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా అర్హులను వెంటనే గుర్తించాలని సూచించారు. ఈ మేరకు తొలి దశలో సుమారు 2.5 లక్షల కొత్త పింఛన్లను మంజూరు చేయాలని ...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్ (RRR), 36 రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వివరించారు. ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో ప్రవాసులు భాగస్వాములు కావాలని కోరారు.

**ఎన్ఆర్ఐల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ**

ఎన్ఆర్ఐలు, వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధ అధికారాలతో కూడిన ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందని వెల్లడించారు. తెలంగాణలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (SIR) కార్యక్రమాన్ని వినియోగించుకుని, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రవాసులకు విజ్ఞప్తి చేశారు.

## కొత్త పెన్షన్లు అందేది వీరికే..

ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 42 లక్షల చేయూత పెన్షన్లు అందుతుండ గా.. కొందరు అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లు క్షేత్ర స్థాయి సమాచారం సేకరణలో తేలినట్లు చెబుతు న్నారు. వీరి పైన వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రారంభానికి ముందే అనర్హులను గుర్తించి ఏరి వేయాలని భావిస్తున్నారు. కాగా.. 202627 వార్షిక బడ్జెట్ లోనూ కొత్త పెన్షన్ల పంపిణీ పైన ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. పంపిణీకి ప్రభుత్వం తుది కసరత్తు కాగా, తాజాగా సీఎం రేవంత్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.

ఈ నెల 15వ తేదీ నుంచి కొత్తగా అర్హులైన వారిని గుర్తించి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఉన్న లెక్కల ప్రకారం కొత్త పెన్షన్లకు 10.40 లక్షల మందికి అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికుల్లో అర్హులైన వారందరికీ పింఛన్లను పంపిణీ చేయాలని రేవంత్ ఆదేశించారు. అర్హులైన ప్రతీఒక్కరికీ తప్పనిసరిగా ఇవి అందాలన్నారు. దివ్యాంగులు మరణిస్తే వారి జీవిత భాగస్వామికి పింఛన్ అందించాలని, పింఛన్ల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకూడదని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీంతో.. ఆగస్టు 15వ తేదీకి ముందే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి లబ్దిదారులకు సమాచారం అందే విధంగా కసరత్తు జరుగుతోంది. అనర్హులను ఏరి వేస్తూనే.. అర్హత ఉన్న అందిరికీ పెన్షన్ అందుతుందని ప్రభుత్వంలోని ముఖ్యులు స్పష్టం చేస్తున్నారు.

## వడ్డీ రేటు తగ్గింపు..!

ముఖ్యంగా గ్రామీణ బ్యాంకుల్లో భారంగా మారిన సర్వీస్ ఛార్జీలతో పాటు రుణాలపై వడ్డీ రేట్ల నుంచి ఊరట కల్పించింది. దీంతో డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుల్లో స్వయం సహాయక సంఘాల రుణాలపై అన్ని సేవా ఛార్జీల్ని మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.5 లక్షలు పైబడిన స్వయం సహాయక సంఘాల రుణాలపై వడ్డీని 13% నుంచి 12%కు తగ్గించారు.

సీఎం చంద్రబాబు చొరవ, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృషితో ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో గ్రామీణ బ్యాంకుల్లో ఇకపై రుణాలు మరింత సులభతరం కానున్నాయి. ప్రభుత్వం గ్రామీణ బ్యాంకుల్లో రద్దు చేసిన వాటిలో రుణాలపై ప్రాసెసింగ్ ఫీజు, డాక్యుమెంటేషన్, ఇన్‌స్పెక్షన్, పాస్‌బుక్, లెడ్జర్, క్యాష్ హ్యాండ్లింగ్ వంటి ఛార్జలు ఉన్నాయి. వీటి ద్వారా ప్రతీ స్వయం సహాయక సంఘానికీ ఏడాదికి 25 వేల వరకూ లబ్ధి కలుగుతుందని అంచనా వేస్తున్నారు.

అలాగే గ్రామీణ బ్యాంకుల్లోని సుమారు 2.75 లక్షల మహిళా సంఘాలకు భారీ ప్రయోజనం కలుగుతుందని అంచనా. ఇప్పటికే డ్వాక్రా సంఘాల్ని బలోపేతం చేయడంతో పాటు వారి ఉత్పత్తులకు అంతర్జాతీయంగా మార్కెటింగ్ కల్పించేందుకు ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. వీటికి కొనసాగింపుగా ఇప్పుడు ఈ నిర్ణయాలు వెలువడ్డాయి.

## ప్రశాంత్ కిషోర్ ఘనవిజయం..!

విలువలకు కట్టుబడి ఉందని బీహార్ మంత్రి విజయ్ కుమార్ సిన్హా తెలిపారు. ప్రతిపక్షాల మాదిరిగా ఎన్నికల కమిషన్‌ను, ఈవీఎంలను గానీ నిందించమన్నారు. ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తామని, రాజ్యాంగబద్ధమైన సంస్థలను గౌరవిస్తామని, ప్రజల తీర్పును అంగీకరిస్తామని వెల్లడించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామాతో ఖాళీ అయిన బంకీపూర్ అసెంబ్లీ సీటుకు గత సోమవారం జరిగిన ఉపఎన్నికలో అనూహ్యంగా పోటీకి దిగిన ప్రశాంత్ కిషోర్ ను బీజేపీ అసలు లెక్కలోకి తీసుకోలేదు. బంకీపూర్ లో కుక్కను లేదా పిల్లిని పెట్టినా గెలుస్తుందని కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ వంటి వారు బీరాలు పలికారు.

కానీ తాజాగా ఢిల్లీ జంతర్ మంతర్ లో జరిగిన నిరసనలకు కొనసాగింపుగా బీహార్ లోనూ యువత రోడ్లపైకి వచ్చారు. బీజేపీకి వ్యతిరేకంగా ఒక్కటయ్యారు. ఇదంతా ప్రశాంత్ కిషోర్ కు కలిసొచ్చింది. బంకీపూర్ లో గెలుపుపై స్పందించిన ప్రశాంత్ కిషోర్.. మూడు దశాబ్దాల పాటు నిలిచిన ఆ కోట కేవలం 30 రోజుల్లోనే కూలిపోయిందన్నారు. కేవలం నాలుగుఐదు కిలోల ఉచిత రేషన్, కుల రాజకీయాలకు అతీతంగా తమ పిల్లల విద్య , ఉపాధి కోసం ప్రభుత్వాలు పనిచేయాలని బీహార్ ప్రజలు కోరుకుంటున్నందువల్లే అది పతనమైందన్నారు. తమ పోరాటం ఏ ఒక్క వ్యక్తికీ వ్యతిరేకం కాదన్నారు. బీజేపీకి మెజారిటీ ఉందని, ఎన్డీయే ప్రభుత్వం కొనసాగుతుందనని, తాము కేవలం ఒక విజ్ఞప్తి మాత్రమే చేస్తున్నామన్నారు. బీహార్ ప్రజలు, ముఖ్యంగా బంకీపూర్ ప్రజలు ప్రధాని మోదీని ఒక అభ్యర్థన చేస్తున్నారన్నారు. అది బీహార్ ముఖ్యమంత్రిగా సమర్థుడైన, సద్గుణ సంపన్నుడైన వ్యక్తిని నియమించాలన్నారు. తద్వారా ప్రజలు తాము బీహారీయులమని గర్వపడేలా, అలాగే తమ పిల్లలకు నాణ్యమైన విద్య, ఉపాధి లభించేలా చూడాలన్నారు.

## ఇక సిద్ధం అయిపోండి


నమోదు అవుతుంది అనే చర్చ జరుగుతోంది. ప్రధాని మోదీ సంచలన నిర్ణయాలు గతంలో ఆగస్టు 5వ తేదనే ప్రకటించారు. 2019 లో ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు ప్రతిపాదన అనూహ్యంగా పార్లమెంట్ లో ప్రవేశ పెట్టారు. విపక్షాలు సైతం అంచనా వేయలేని విధంగా ఈ చట్టం ప్రతిపాదన.. ఆమోదం.. అమలు ద్వారా ప్రధాని మోదీ.. షా ద్వయం తమ కార్యాచరణ పక్కాగా అమలు చేసారు. ఈ నిర్ణయం దేశ వ్యాప్తంగా అందరి ప్రశంసలు అందు కుంది. అదే విధంగా 2020 ఆగస్టు 5న అయోధ్య రామ మందిర నిర్మాణానికి భూమిపూజ జరిగింది.

శాతాబ్దా ల కాలంగా కోట్లాది మంది ఆకాంక్ష నెరవేర్చేందుకు తొలి అడుగు పడిన రోజు. తరువాత 2024 జనవరి 22న రామాలయం ప్రారంభం అయింది. మోదీ ప్రభుత్వంలో ఇంతటి ప్రాధాన్యత ఉన్న ఆగస్టు 5 మరో సారి వస్తున్న వేళ... ఈ సారి తీసుకునే నిర్ణయం పైన అంచనాలు మొదలయ్యాయి ప్రధాని నిర్ణయం పై ఉత్కంఠ ఇక.. సెంటిమెంట్ గా మారిన ఆగస్టు 5 వస్తుండటంతో ఈ సారి కీలక ప్రకటన ఉంటుందని భావిస్తున్నారు. కేంద్రం ఇప్పటికే మహిళా రిజర్వేషన్లు.. డీ లిమిటేషన్ బిల్లును గతంలో వీగిపోవటంతో ఈ సారి ఎలాగైనా ఆమోదించేలా కార్యాచరణ సిద్ధం చేసింది. టీఎంసీ, ఆప్, శివసేన (థాకరే) నుంచి చీలిక ఎంపీల మద్దతు తో బిల్లు పాస్ చేయించాలని భావిస్తోంది. అయితే.. ఢిల్లీలో మారుతున్న రాజకీయ లెక్కల వేళ ఈ సమావేశాల్లో బిల్లు ఉంటుందా లేదా అనేది సస్పెన్స్ గా మారుతోంది. అయితే.. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాత కేంద్ర కేబినెట్ ప్రక్షాళన తప్పదని భావిస్తున్నారు. ఇప్పటికే కసరత్తు పూర్తయింది.

పాలనా పరంగానూ పలు నిర్ణయాల అమలు దిశగా కేంద్రం కొత్త ఆలోచనలు సిద్ధం చేస్తోంది. దీంతో.. పార్లమెంట్ సమావేశాలు ప్రస్తుతం కొనసాగుతున్న వేళ.. ఆగస్టు 5న కేంద్రం ఏ నిర్ణయం చేస్తుందనేది రాజకీయంగా ఇప్పుడు ఉత్కంఠ పెంచుతోంది.

# క్రోధంతో వచ్చాను సంతోషంతో కాదు..

- భయం పుట్టించిన భవిష్యవాణి...
- నేనెందుకు మీకు సమాధానం చెప్పాలి?
- రంగం కార్యక్రమంలో అమ్మవారిని పూనిన స్వర్ణలత ఆగ్రహ ఆవేశాలు...
- దోసెడంత మంచి చేస్తే గోరంత కూడా నాకు సంతోషం కలిగించలేదు..
- అగ్నికి బలియే వాళ్ళు వరదల్లో కొట్టుకుపోయే వాళ్ళు కొట్టుకుపోని..
- ఆరు నెలలు సమయం ఇస్తున్న నా విగ్రహ ప్రతిష్టాపన చేయాల్సిందే...
- అడ్డు వచ్చిన వారిని కాలితో తొక్కిపడేస్తా..



జయభేరి, హైదరాబాద్ :

ఇది భవిష్యవాణి రంగంలో స్వర్ణలత అమ్మవారిని పూని చెప్పిన మాటలు.. వాస్తవానికి బోనాలు పెడుతున్నారే గాని అందులో భక్తి కనిపించట్లేదని ఎంతకాలం నేను ఓపిక పట్టాలని నేను ఇప్పుడు సంతోషంతో రాలేదు క్రోధంతో వచ్చాను అంటూ పండ్లు పటపట కొరుకుతూ భవిష్యవాన్ని వినిపించిన స్వర్ణలత ఒకసారి కూడా ప్రజలపై కనికరం చూపలేదు. అమ్మ మమ్మల్ని మీరే ఆదుకోవాలి అంటూ ప్రాధేయపడిన ఎందుకు ఆదుకోవాలి రా నేనెందుకు సమాధానం చెప్పాలి రా అంటూ ఎదురుదాడికి దిగిన అమ్మవారి మాటలు ఈ సమాజాన్ని అగ్గితో కడిగి పడేసాయి... అహం పెరిగిపోయింది స్వార్థం నాగుపాముల పూసలు పడుతుంది. మీలో భక్తి భావం లేదు ముమ్మాటికీ నన్ను సంతోషపెట్టడం లేదు. నీ మాటలు నేను నమ్మలేను.. నేను సంతోషంగా లేనురా బాలకా అంటూ ఆవేశంతో బుసలు పడుతూ పండ్లు పటపట నములుతూ వినిపించిన భవిష్యవాన్ని రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అంధకారమయంగా మారనుందా అన్నట్లు అనిపించింది..

ఎన్ని రోజులు భవిష్యవాణి అంటే అమ్మవారు సంతోషంగా ఉన్నారు వరాల ఎన్నో కురిపించారు పాడిపంటలు బాగుంటాయి జిల్లా అందరూ ఆరోగ్యంగా ఉంటారు అని అనుకున్న ఈ ప్రజలకి ఆశ నిరాశ జనకంగా ఉండడంతో భక్తులు ఆందోళనలో మునిగి భయభ్రాంతులకు గురవుతున్నారు.. వాడవాడలో గల్లి గల్లిలో నా విగ్రహాలకు పూజలు చేస్తూ భక్తి భావంతో మీరు బోనం పెడుతున్నాము అని అనుకుంటున్నారే కానీ ఏ ఒక్కరన్న భక్తితో నాకు పూజలు చేస్తున్నారా? భక్తి భావంతో నన్ను సేవిస్తున్నారా? పూజిస్తున్నారా? ముమ్మాటికి నేను ఏమి చేయలేను నా పనికి అడ్డొచ్చిన వాళ్లకి మాత్రం నా కాలితో తొక్కి నలిపేస్తాను అంటూ ఆవేశంతో భవిష్యవాణిని వినిపించింది



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు,
బెస్ట్ ఆడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత

స్వర్ణలత. రాష్ట్రం సాధించుకున్న నాటి నుండి నేటి వరకు ఉజ్జయిని మహంకాళి అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చి ఇంతవరకు మీరు మాట నెరవేర్చుకోలేదు అంటూనే కుంభ వర్షా లు అగ్ని మరణాలు సంభవిస్తాయిరా మీరు ఎవరు ఆపలేరు అంటూ రాష్ట్ర ప్రజలకు భయాన్ని పరిచయం చేసింది... ఇంకోవైపు వివిపి ల కోసమే సెక్యూరిటీ అన్నట్టుగా జోగినీలు తీసుకొచ్చిన కోణం కింద పడిపోవడంతో జోగినీలు ఆవేశపూరితంగా తెలంగాణ ప్రభుత్వం పై విరుచుకుపడుతూ శాపనార్థాలను పెట్టారు... అది చాలుదన్నట్టు భవిష్య వాణి రంగంలో

స్వర్ణలత తో మాట్లాడిన అమ్మవారు విషప్రళయంగా మారింది.. క్రోధంతో నేను వచ్చాను అన్న మాటలు నే ఈ ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకుంటారో ఏమో తెలియదు గానీ ప్రజలు సమాజం అమ్మవారిని మాయమాటలతో నమ్మించి మోసం చేశారు అన్నది మాత్రం అమ్మవారు స్వయంగా గుర్తించి, క్రోదంతో వచ్చాను అంటూ ఎన్నో శాపనార్థాలు పెట్టింది.

**వాస్తవానికి అమ్మవారి భవిష్యవాణిని మనం ఎలా అర్థం చేసుకోవాలి...**

మనుషుల్లో మానవత్వం కరువైంది. నేను గొప్ప అంటే కాదు నేనే గొప్ప అంటూ అహం పెరిగిపోయింది స్వార్థం నాగుపాముల బుసలు కొడుతుంది. నయ వంచకులే ఈ సమాజంలో పెద్ద మనుషులుగా చలామణి అవుతున్నారు... అహం తగ్గించుకోకపోతే వినాశనం మన పక్కనే వేచి చూస్తుంది అన్న చురకను ఈ భక్తులు అర్థం చేసుకోవాలి. హిందూ మతం కులం అంటూ గొడవలు పెట్టుకుంటున్న నేటి రాజకీయ చదరంగంలో బలి పశువులుగా మారిన భక్తులే బాగా ఆలోచించుకోవాలి. ఓట్ల కోసం రాజకీయ పార్టీలు దేవుళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయంగా లబ్ది పొందడం చూస్తున్న ఎవరూ మాట్లాడకపోవడం ఇవ్వాళ రంగం కార్యక్రమంలో భవిష్యవాణి పేరుతో అమ్మవారి మాట్లాడిన మాటలే అందుకు తార్కాణం. విశ్వ మానవ మనుగడకు నడుంబిగించిన ఎంతోమంది హిందూ సమాజంలో ఓ విప్లవాన్ని తీసుకొచ్చారు.. అదంతా పక్కనపెట్టి ఒకే ఒక్క పదంతో ముందుకెళ్తూ ప్రపంచాన్ని మొత్తం మత విద్వేషాలతో రెచ్చగొడుతూ లాభపడుతున్నది ఎవరు..? భక్తి పేరుతో అమ్మవారిని మోసం చేసింది ఎవరు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సింది అమ్మవారిని పూజించే భక్తులే..!? జగద్రక్షక జగజ్జనని అమ్మ అని పిలిస్తే చాలు కరుణించే ఆ దేవత కన్నీరు చేసి మీరు మోసగాళ్లు రా అని అంటుంటే... మీ భక్తి భావాన్ని ఎక్కడ పెట్టుకుంటారు..? మీ పవిత్రతను ఎలా నిరూపించుకుంటారు? సమసమాజ స్థాపన కోసం ఆనాడు ఆదిశంకరాచార్యులు విప్లవం కొనసాగిస్తే నేడు అదే హిందూ మతం ఉద్వేశాలను రెచ్చగొడుతూ సాటి మనిషిని ప్రేమించలేనప్పుడు అమ్మవారు ఎలా కరుణిస్తారు? ఎలా వరాలు అందిస్తారు? క్రోధంతో నేను వచ్చాను అని అన్నప్పుడే ఈ సమాజం ఎప్పుడు చనిపోయింది అని అర్థం... అహం తగ్గించుకోండి లేదంటే తొక్కి నలిపేస్తా అన్న మాటలను ఈ సమాజం కళ్ళు విప్పింది... అంద భక్తులకు అమ్మవారి మాటలు కనువిప్పు కావాలి.. రంగం భవిష్యవాణి రణరంగంగా మారింది అంటే ఈ ప్రజలే సమాధానం చెప్పాలి.. పాడైపోయిన సమాజాన్ని బాగు చేయాలి అంటే ఆ సమాజమే తన తప్పును తెలుసుకొని సరైన దారిలో ధర్మ మార్గంలో నడవాలి.. ఒకరినొకరు ప్రేమించుకునే సహోదర భావాన్ని అందిపుచ్చుకోవాలి.. అహాన్ని వీడి స్వార్థాన్ని వదిలి సమాన మన్న ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలి... సర్వేజనా సుఖినోభవంతు అంటే స్వార్థం తో కూడిన మాట కాదు సర్వేజనా సుజనో భవంతు అనే విషయాన్ని ఇప్పుడు పిల్లల నుండి పెద్దలు కూడా తెలుసుకోవాల్సింది తరుణం...

## స్త్రీ నిధి రుణాల్లో రూ.18 లక్షల అక్రమాలు




- వివోఏ పై చర్యలు తీసుకోవాలని మహిళల వినతి

జయభేరి, చేగుంట ఆగస్ట్ 03 :

మెదక్ జిల్లా టేక్మల్ మండలం టేక్మల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామ మహిళా సమాఖ్య సభ్యులు స్త్రీ నిధి ఖాతాల్లో తమకు తెలియకుండా అక్రమంగా రుణాలు తీసుకుని నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ సంబంధిత వివోఏ పై శాఖాపరంగా, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. సోమవారం విడుదల చేసిన వినతిపత్రంలో మహిళలు తెలిపిన వివరాల ప్రకారం.. కనక దుర్గ, మహేశ్వరి, మల్లేశ్వరి, మల్లికార్జున, నల్ల పోచమ్మ, సంతోషిమాత, వీరహనుమాన్, విజయలక్ష్మి తదితర సంఘాలకు చెందిన సభ్యుల పేర్లపై వారి ప్రమేయం లేకుండానే 2023లో స్త్రీ నిధి రుణాలు మంజూరు చేసినట్లు ఇటీవల తెలిసిందన్నారు. తమకు చదువు రాకపోవడాన్ని ఆసరాగా తీసుకుని, తమ పేర్లపై తీర్మానాలు రూపొందించి సంతకాలను ఫోర్జరీ చేసి రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బురుజుకింది ఇందిర, సాదు పోచమ్మ, సాదు సునంద, గంగమ్మ, కుర్మ మానెమ్మ, కుర్మ పోచమ్మ, గొల్ల సాయమ్మ, సొంగ గంగమ్మతో పాటు మరికొందరు బాధితులుగా ఉన్నట్లు పేర్కొన్నారు. స్త్రీ నిధి రుణాలతో పాటు సిఐయఫ్ , వెలుగు గ్రామ సంఘం నిధులు కలిపి సుమారు రూ.18 లక్షల మేర అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. ఈ అవకతవకలకు గ్రామ వివోఏ ఆంజనేయులు బాధ్యులని ఆరోపించిన మహిళలు, సంబంధిత సంఘాల బ్యాంకు ఖాతాల లావాదేవీలను పూర్తిస్థాయిలో విచారించి, నిధుల దుర్వినియోగంపై శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ కేసు నమోదు చేసి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తమకు న్యాయం చేసి ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్ లో భారీ వర్షం

సీపీ సజ్జనార్ నగరవాసులు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, ఇంట్లోనే ఉండాలని సూచించారు. ఇప్పటికే బయట ఉన్నవారు వర్ష తీవ్రత పెరిగే లోపు తమ పనులను త్వరగా ముగించుకుని క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. వర్షం మొదలైన తర్వాత బయట ఉంటే ఇబ్బంది కావచ్చని హెచ్చరించారు. ముఖ్యంగా నీరు నిలిచిన రహదారులు, ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల గుండా ప్రయాణాలు చేయడం అస్సలు సురక్షితం కాదని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త నగరంలో ట్రాఫిక్ జామ్ లు అయ్యే అవకాశం ఉన్న కారణంగా ఇళ్ళకు వెళ్ళటానికి ఆలస్యం అవుతుందని, అందుకు తగినట్టు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ చేసేటప్పుడు వేగం తగ్గించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు పరిస్థితులను గమనించి నెమ్మదిగా ప్రయాణించాలని అన్నారు. రోడ్లు స్కిడ్ అయ్యి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వర్షాల కారణంగా రహదారుల పై నీరు ఉంటే ఇబ్బంది జాగ్రత్త అత్యవసర సమయాల్లో కూడా అప్రమత్తంగా ఉంటూ అందరూ సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా రహదారులపై నీరు నిలవడం, ట్రాఫిక్ సమస్యలు ఏర్పడే అవకాశం ఉండటంతో ప్రజలు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని సలహా ఇచ్చారు. నగరవాసులు ఈ హెచ్చరికలను పాటించి తమ భద్రతను కాపాడుకోవాలని సీపీ సజ్జనార్ కోరారు. వాతావరణం సాధారణ స్థితికి వచ్చే వరకు అనవసర ప్రయాణాలు నివారించడం మంచిదని ఆయన సూచించారు.

## ఛార్జిషీట్ ఆ సూసైడ్ నోట్

- జాబ్ క్యాలెండర్ అంశాల్లో ప్రభుత్వం పై మండిపడ్డారు
- యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్ల ను తీసుకువచ్చి బిల్డప్పులు కొట్టారని ఎద్దేవా
- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు..!!

జయభేరి, హైదరాబాద్ :



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొద్ది రోజులుగా కాంగ్రెస్ వర్సస్ బీఆర్ఎస్ రాజకీయం పతాక స్థాయికి చేరింది. సీఎం రేవంత్ లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. సీఎం రేవంత్ సైతం గులాబీ పార్టీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. ఈ సమయం లోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ ను టార్గెట్ చేస్తూ కీలక వ్యాఖ్యలు చేసారు. యువత కు మద్దతుగా తీర్మానం.. జాబ్ క్యాలెండర్ అంశాల్లో ప్రభుత్వం పై మండిపడ్డారు. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్నికల ముందు డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ మోసం చేసారని... రాష్ట్రంలో నిరుద్యోగులు నిర్వేదంలో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ఏమైందని కేటీఆర్ ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలో గడ్డం వేణు అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ప్రస్తావించారు. రెండు పేజీల సూసైడ్ నోట్‌లో సీఎం, డిప్యూటీ సీఎం, రాహుల్‌గాంధీకి రాశారని.. ఈ లేఖను వారికి షేర్ చేయాలని ఆయన తన సూసైడ్ నోట్‌లో తెలిపారని అన్నారు. ఈ లేఖ సూసైడ్ నోట్ కాదని కాంగ్రెస్ పాలనపై ఛార్జ్‌షీట్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో, దేశంలో యువత నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. యూత్ డిక్లరేషన్ పేరుతో ఢిల్లీ నుంచి పెద్ద వాళ్లను తీసుకువచ్చి బిల్డప్పులు కొట్టారని ఎద్దేవా చేశారు.

కేటీఆర్ తాజా వ్యాఖ్యలతో ముఖ్యమంత్రి ఇంజనీర్లను క్రిమినల్ వేస్ట్ అన్నారని ధ్వజమెత్తారు. రేవంత్ వ్యాఖ్యలపై రాహుల్ ఉలకడు పలకడని ఎద్దేవా చేసారు. రాహుల్‌కు, రేవంత్‌కు విద్యార్థుల ముందుకొచ్చి మాట్లాడే దమ్ములేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాహుల్ గాంధీ కనపడరని చెప్పుకొచ్చారు. సొంత నియోజకవర్గంలో యువకుడు సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నం చేసుకుంటే భట్టి ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. 16,979 ఉద్యోగాలు ఇచ్చామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పిందని గుర్తు చేసారు. తమ హయాంలో 2లక్షల 32వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని ప్రస్తావించారు. ఎమ్మెల్యేగా ఓడిపోతే సప్లిమెంటరీలో రేవంత్‌రెడ్డి ఎంపీ అయ్యారని చెప్పుకొచ్చారు. ఆయన ఎన్నడైనా పోటీ పరీక్షలు, ఎంట్రన్స్ పరీక్షలు రాశారా అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి సమాధి కట్టడం ఇంజినీరింగ్ విద్యార్థులకు తెలుసు అని హెచ్చరించారు.

# రామలింగేశ్వరుడికి అభిషేకాలు

- శ్రీలక్ష్మి నరసింహ స్వామి నిత్యరాబడి రూ.15.77 లక్షలు

**జయభేరి, యాదగిరిగుట్ట, ఆగష్టు 03:**



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం శివుడికి ప్రీతికరమైన రోజు కావడంతో రామలింగేశ్వరుడికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**శ్రీనారసింహుడికి నిత్యపూజలు..**

శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం,నిత్య కల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీనార సింహుడి నిత్యరాబడి..**

శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా సోమవారం రూ.15,77,322 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.47,450, బ్రేక్ దర్శనం ద్వారా రూ.1,51,800, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాల ద్వారా రూ.32,000, వీఐపీ దర్శనం ద్వారా రూ.2,66,850, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.3,39,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.66,916,ప్రసాద విక్రయం ద్వారా రూ.3,51,550, కల్యాణకట్ట ద్వారా రూ.25, 000తో పాటు వివిధ శాఖలు,పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.



## నేడు సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- అన్నా సాగర్ ఫామ్ హౌస్ లో వేడుకలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామ పరిధిలోని సరోజ్ రెడ్డి ఫామ్ హౌస్ లో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. అలాగే ఆయన కుమారుడి డోలారోహణ కార్యక్రమాన్ని కూడా ఈ సందర్భంగా నిర్వహించనున్నారు. కావున ఈ కార్యక్రమాలకు పెద్దలు, మిత్రులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సరోజ్ రెడ్డి యువసేన నాయకులు కోరారు.

## కొత్త తరహాలో సరోజ్ రెడ్డికి శుభాకాంక్షలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ దేవరకద్ర నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డికి సోమవారం ఆయన అభిమానులు విదూత రీతిలో వరి నారు పేర్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 4న మందడి సరోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించనున్నారు. దీనికి గాను ఆయన అభిమానులు ఒకరోజు ముందుగానే వరి నాట్లు వేసే పొలంలో ఆయన పేరుతో వరి నారును పేర్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అభిమానులు చేసిన ఈ వినూత్న కార్యక్రమం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.

## సాధారణ మహిళ గ్రామసభ



**జయభేరి, గుడిపల్లి :**

గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి గ్రామ సభలో గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై చర్చ (2026, 2027) మరియు మహిళా ప్రాముఖ్యత హక్కులపై అవగాహన మరియు సమస్యల పైన చర్చ జీవవైవిధ్య యజమాన్య కమిటీ ఏర్పాటు పై చర్చ జరపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ విజయ రెడ్డి, ఉప సర్పంచ్ అరవపల్లి సీనయ్య మహిళ సంఘాలు అంగన్వాడి టీచర్లు ఫీల్డ్ అసిస్టెంట్ ఏఎన్ఎంలు గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# కేబుల్ ఛానళ్ళకు అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలి

- సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**హైదరాబాద్, ఆగస్టు 03:**



రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళలో పనిచేస్తున్న జర్నలిస్టులకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పలువురు ఫెడరేషన్ నాయకులతో కలిసి సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అక్రెడిటేషన్ల ప్రక్రియ ప్రారంభమై నాలుగైదు నెలలవుతున్నా, ఇంతవరకు అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులు అందలేదని, ముఖ్యంగా కేబుల్ ఛానళ్ళకు సంబందించిన జర్నలిస్టులకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని మామిడి సోమయ్య అన్నారు. ఇప్పటివరకు అనేక కొర్రీలు పెట్టి కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ కార్డుల సమస్యను పరిష్కరించలేదని, జిల్లాల్లో డీపీఆర్వోలు కేబుల్ ఛానల్ జర్నలిస్టులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. అన్ని అర్హతలున్న కేబుల్ ఛానళ్ళకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులివ్వాలని, జిల్లా కేంద్రంలో స్టూడియో ఉండాలన్న నిబంధనను సడలిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంఐబీ రిజిస్ట్రేషన్ తో ఐపీ బాక్స్ ల ద్వారా నడుస్తున్న అన్ని ఛానళ్ళకు కూడా అక్రెడిటేషన్ కార్డులివ్వాలని మామిడి సోమయ్య కోరారు. కేబుల్ ఛానళ్ళ అక్రెడిటేషన్ల సమస్య అతి త్వరలోనే పరిష్కారమవుతుందని స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి అన్నారు. కేబుల్ ఛానల్ జర్నలిస్టులందరికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కోకన్వీనర్ ఆర్.శ్రీనివాస్ గౌడ్, కేబుల్ ఛానళ్ళ ప్రతినిధులు మహ్మద్ షఫీవుద్దీన్, జీవన్ కుమార్ గౌడ్, ఫారూఖ్ పటేల్, జూలూరు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనులను గడువులోగా పూర్తి చేయాలి

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన
- మదనాపురం మండల సరస్వభ్య సమావేశం

**జయభేరి, దేవరకద్ర :**



ప్రభుత్వ పనులను అధికారులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సూచించారు. మదనపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఆర్అండ్‌బీ, ఉద్యానవన, ఎక్సైజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, వెటర్నరీ తదితర అన్ని శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని సమావేశంలో వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాల సంబంధించి సర్పంచులతో చర్చించి, సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. రెవెన్యూ శాఖ భూ సమస్యలు, ప్రజల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతగానో మెరుగుపరిచింది, తద్వారా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్స్ పెరిగాయన్నారు. ఉపాధి హామీ పథకం కు సంబంధించి, నూతన విబిజి రాం జి పనులపై అధికారులు సర్పంచ్ లకు అవగాహన కల్పించాలన్నారు. సర్పంచ్ లతో చర్చించి, ప్రతి గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలన్నారు. నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలి, రాబోయే సీజన్ ను దృష్టిలో ఉంచుకుని, మెడిసిన్ (డ్రగ్స్)ను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలి, త్వరలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్,ఏబి స్విచ్లు, పోల్స్ తదితర విద్యుత్ ఉపకరణాలు వస్తున్నాయి, మండలాల వారిగా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పశువైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత సమర్థవంతంగా అందించాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలు, మండల కేంద్రాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. రోడ్లు, భవనాల నిర్మాణ పనులను, నిర్ణీత గడువులో పూర్తి చేయించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఉద్యానవన పంటలను ప్రోత్సహించి, రైతులకు ఉద్యానవన పంటల గురించి అవగాహన కల్పించి, ఉద్యాన పంటల సాగును మరింతగా పెంచేలా హార్టికల్చర్ అధికారులు పనిచేయాలని సూచించారు. విద్య, వైద్యం, ఇరిగేషన్ శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టి మన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మదనపురం మండలంలో 90% ఇండ్లకు గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం మదనపురం మండలంలోని సరళసాగర్, నెల్విడి, కూరుమూర్తి రాయ ఎత్తిపోతల పథకాలను పట్టించుకోలే, మన ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల మరమ్మత్తుల కోసంn 5 కోట్లు మంజూరు చేసిందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే జియంఆర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.





## నూతన సీసీ రోడ్డు నిర్మాణ పరిశీలన

**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండలంలోని గుజ్జులపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి, సర్పంచ్ మాదం శ్రావణిశ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శితో కలిసి వివో బిల్డింగ్, నూతన సీసీ రోడ్డు నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ తాళ్లపల్లి చిన్న వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జీఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలం కందూరులో అనారోగ్యంతో మృతి చెందిన మందడి ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆర్శించారు. ఈ సందర్భంగా మృతుడి పార్థివ దేహం పై పూల మాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2 రోజులు మార్కెట్ యార్డుకు సెలవులు




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు హమాలీల కోరిక మేరకు 2 రోజులపాటు సెలవు ప్రకటించారు. బోనాల వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 4,5 తేదీలలో మార్కెట్ యార్డులో ఎలాంటి క్రయవిక్రయాలు జరగవని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సోమవారం ప్రకటనలు తెలిపారు. కావున ఈ విషయాన్ని రైతులు, ఖరీదుదారులు, కమిషన్ ఏజెంట్లు, దడవాయిలు, గుమస్తాలు, హమాలీ చాట కూలీలు గమనించి మార్కెట్ యార్డ్ కు సహకరించాలని ఆయన కోరారు. ఈనెల 6న మార్కెట్ యార్డులో యధావిధిగా జరుగుతాయని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

## నేడు దేవరకద్రలో బోనాల వేడుకలు

- ముస్తాబైన పోచమ్మ అమ్మవారి దేవాలయం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో మంగళవారం పోచమ్మ అమ్మవారి బోనాల వేడుకలను నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది అమ్మవారి బోనాల వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా అమ్మవారి బోనాల వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అమ్మవారి దేవాలయాన్ని రంగులు వేసి, మామిడి, వేప తోరణాలు కట్టి ముస్తాబు చేశారు. బోనాల వేడుక రోజు ముందుగా ఉదయం 9 గంటలకు కురుమ యాదవులు అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పిస్తారు. అనంతరం అంబలిని తీసుకొని అమ్మవారి గుడి నుండి పరిగెత్తుకొని తమ తమ గొర్ల వద్దకు చేరుకుంటారు. అక్కడ ఆ అంబలిని తమ గొర్లపై చల్లుకుంటారు. ఈ విధంగా చేయడం వల్ల గొర్లకు ఎలాంటి వ్యాధులు రావని కురుమ యాదవుల ప్రగాఢ విశ్వాసం. అనాదిగా ఈ ఆచారం వస్తుంది. అనంతరం సాయంత్రం 5 గంటలకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ రీతిలో శోభాయమానంగా అలంకరించిన బోనం కుండలతో పెద్ద ఎత్తున ఊరేగింపుగా పోచమ్మ గుడి వద్దకు చేరుకుంటారు. అనంతరం అక్కడ బోనాలతో దేవాలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహిస్తారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులంతా ఒక్కసారిగా తరలి రావడంతో కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న అమ్మవారి దేవాలయం భక్తజన సందోహంతో కిటకిటలాడుతుంది. బోనాల వేడుకలు పురస్కరించుకొని గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మండల స్థాయి నుండి జిల్లాలో ఘన విజయం

- రంగారెడ్డి జిల్లా స్త్రీ నిధి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అరుంధతి వెంకట్ రెడ్డికి అభినందనలు తెలిపిన బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 03 :**

మండల స్థాయి పదవిలో ఉంటూ మహిళా సంఘం మహిళలకు సేవలందిస్తూ, రంగారెడ్డి జిల్లా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా పోటీ చేసి ఘన విజయం సాధించిన నాగులపల్లి గ్రామానికి చెందిన నాల్లపురం అరుంధతి వెంకట్ రెడ్డికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం ఆమె స్వగృహంలో అభినందనలు తెలిపి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో నాగులపల్లి గ్రామానికి చెందిన అరుంధతి వెంకట్ రెడ్డి విజయం ఒక మైలురాయి అని అన్నారు. ఆమె మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి మహిళల సాధికారతకు మరింత కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి గ్రామ ఉప సర్పంచ్ సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమాదేవి నాయకత్వానికి మద్దతుగా పార్టీలో చేరికలు

- గంగాపురం ఉమాదేవి ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేనలో మహిళల భారీ చేరిక
- షాద్‌నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా మహిళల్లో నమ్మకం పెరుగుతోంది



**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 03 :**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన మహిళా అధ్యక్షురాలు గంగాపురం ఉమాదేవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు తెలంగాణ రక్షణ సేన కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఉమాదేవి చేతుల మీదుగా వారికి పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ....తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మార్గదర్శకత్వంలో, షాద్‌నగర్ నియోజకవర్గంలో గంగాపురం ఉమాదేవి ముదిరాజ్ మహిళల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆమె నాయకత్వంపై పూర్తి విశ్వాసంతోనే తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన షాద్‌నగర్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలాడి అంజనేయులు పాల్గొని, పార్టీలో చేరిన మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**జయభేరి, దేవరకొండ :**

అన్నబోయినపల్లిలో పోలే ముత్తయ్య పరమ పదించినారు కావున ఉప్పల చారిటబుల్ మాజీ మిషన్ భగీరథ మాజీ చైర్మన్ తెలంగాణ స్టేట్ కు ఉప్పల వెంకటేష్ పోలే వారి కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో కేరా వెంకటేష్ మాజీ ఎంపిటిసి రైతు కమిటీ మాజీ టిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరకొండ శ్రీనివాస్ మూల జంగయ్య అన్నబోయిన పల్లి గ్రామ కమిటీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే నాగయ్య వార్డ్ మెంబర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ ను ప్రారంభించిన ఆర్.బి రాథోడ్



**జయభేరి, దేవరకొండ :**

వినియోగదారుల విశ్వాసాన్ని చూడగంటూ వ్యాపారం మన్నిక నమ్మకంతో నిర్వహించినట్లయితే వినియోగదారులకు నమ్మకం కలుగుతుందని తద్వారా వ్యాపార అభివృద్ధికి దోహదం జరుగుతుందని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ బి రాథోడ్ అన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి సభ్యుడు హరిప్రసాద్ పీఏ పల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రాఘవేంద్ర ట్రేడర్స్ దుకాణాన్ని సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ ఆర్.బి రాథోడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషాలను శాలువాలతో సన్మానించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు సైతం హరిప్రసాద్ శాలువతో ఘనంగా సన్మానించి వ్యాపార అభివృద్ధికి మరింత పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.యువత వ్యాపార రంగంలో రాణించేందుకు స్వయం శక్తిగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిప్రసాద్ కుటుంబ సభ్యులు చిలుకూరి మహేందర్, ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు నల్గొండ జిల్లా అధ్యక్షుడు బండి నరేష్, తడక మల్ల బిక్షమయ్య, గార్లపాటి శ్రీను , అల్తాఫ్ ఓర్సు వెంకటేష్, ఇబ్రహీం ,వెంకటేష్ ,మహేందర్, వెంకటయ్య, స్నేహితులు నాగార్జున నగేష్,అనిల్, అజయ్, కోటేష్ పాల్గొన్నారు.

# జిఎంఆర్ లాంటి ఎమ్మెల్యేను చూడలేదు

- మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్

**జయభేరి, దేవరకద్ర :**



నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి ప్రజల పట్ల ఐక్యత భావంతో పనిచేస్తున్న దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఇలాంటి ఎమ్మెల్యేలు తాను ఇంతవరకు చూడలేదని మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కోరారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఏ టి ఆర్ గార్డెన్స్‌లో సోమవారం తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తురుక కాశ ముస్లిం కమ్యూనిటీకి చెందిన లబ్ధిదారులకు జనరేటర్లు, టూల్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ శాఖ మంత్రివర్యులు మహమ్మద్ అజారుద్దీన్, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్‌తో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) లబ్ధిదారులకు జనరేటర్లు, టూల్ కిట్లను పంపిణీ చేశారు.మైనార్టీల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి ప్రోత్సాహానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు. జనరేటర్లు, టూల్ కిట్ల వంటి ఉపాధి ఆధారిత పథకాల ద్వారా లబ్ధిదారులు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్తకోట, దేవరకద్ర, భూత్పూర్, అడ్డాకుల, చిన్న చింతకుంట మండల కేంద్రాల్లో మిని షాదీ ఖానాలను మంజూరు చేయాలని మైనార్టీ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌ను ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ సానుకూలంగా స్పందించారు. మైనార్టీల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సచివాలయంలోని మైనార్టీ శాఖ కార్యాలయానికి అనేక సార్లు వచ్చి నిరంతరం ఫాలోఅప్ చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి లాంటి కమిట్మెంట్ ఉన్న ఎమ్మెల్యేను తాను చూడలేదని మంత్రి గారు పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధిపై చిత్తశుద్ధి, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న జియంఆర్ ను ప్రజలు మరోసారి గెలిపించాలని, ఎన్నిసార్లు పోటీ చేస్తే, అన్ని సార్లు గెలిపించాలని మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ నియోజకవర్గ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. తదనంతరం మైనార్టీల సంక్షేమం, ఉపాధి కల్పన, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్, కొత్తకోట మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- షాద్‌నగర్‌లో బీరప్ప దేవాలయాల ధ్వంసం ఘటనను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు అందె బాబయ్య

**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 03 :**



షాద్‌నగర్ పట్టణ శివారులోని ఫరూఖ్‌నగర్ సీఎస్‌కే విల్లా వద్ద ఉన్న బీరప్ప, యెల్లమ్మ, మహంకాళి దేవాలయాలు ధ్వంసమైన ఘటనను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు అందె బాబయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. బాధితులు, స్థానిక ప్రజలను కలిసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరాధ్య దైవాల ఆలయాలను ధ్వంసం చేయడం అత్యంత దురదృష్టకరమైన మరియు బాధాకరమైన ఘటన అని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. దోషులు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకొని దేవాలయ భూములను ప్రహరీ గోడను నిర్మించాలని అన్నారు. బీజేపీ నాయకులు అందె బాబయ్య మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఫరూఖ్‌నగర్ ప్రాంతంలో దేవాలయాలపై వరుసగా జరుగుతున్న దాడులు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనల వెనుక ఉన్న అసలు నిందితులను గుర్తించేందుకు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. అంతేకాకుండా ధ్వంసమైన దేవాలయాలను యథాస్థితికి తీసుకువచ్చి పునర్నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టి, మత సామరస్యాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల ధ్వంసం ఘటనలో నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు పిల్లి శేఖర్, ఎస్పీ శివ, కిషోర్, లక్ష్మణ్ నాయక్, చిపిరి రవి, నక్కల వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారి బోనాల జాతర


**జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 03 :**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో ఆదివారం మహంకాళి బోనాల వేడుక కురుమ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం తెలంగాణ బోనాల జాతర సందర్భంగా కుల పెద్దలు అందరూ కలిసి మెలిసి అంగరంగ వైభవంగా మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకుంటారు. కురుమ సంఘం కులస్తులు ప్రతి ఒక్కరు మహంకాళి అమ్మవారి బోనం చాలా పవిత్రతతో అమ్మవారికి బోనం చేసి నైవేద్యం సమర్పించి, తమ మొక్కలు చెల్లించుకుని, అమ్మవారిని వేడుకుంటారు. బోనాల పండుగ సందర్భంగా కురుమ సంఘం నేతలు మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం తెలంగాణ బోనాల జాతరలు భాగంగా తమ గ్రామంలో ప్రత్యేకంగా తమ సొంత నిధులతో, దాతల సహాయ సహకారాలతో ప్రత్యేకంగా తమకంటూ ఒక గుడిని నిర్మించుకొని మహంకాళి అమ్మవారిని ప్రతిష్టించడం జరిగిందని అన్నారు.

**ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసం..**

ప్రత్యేకంగా పోతరాజుల ఆటపాటల విన్యాసాలు భక్తులను మరింత ఆశ్చర్యపరిచే విధంగా గంభీరంగా అత్యంత వైభవంగా వారి నాట్యాలతో అలరించారు. డోలు చప్పుళ్ళకు పూనకాలు వచ్చే విధంగా పోతరాజుల సన్నివేశాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కురుమ కులస్తులు అందరూ ప్రతి సంవత్సరం కుల పెద్దల నిర్ణయాల మేరకు ప్రతి ఇంటా బోనం చేసి అందరము కలిసిమెలిసి ఆటపాటలతో పోతరాజుల సన్నివేశాలతో వైభవంగా జరుపుకుంటామని, ప్రతి ఒక్కరూ ఇంటింటా గొప్ప పండుగ వాతావరణం కనిపిస్తుందని అన్నారు. కురుమగల వస్తేలే కాకుండా గ్రామంలో ఉండే ప్రతి ఒక్కరూ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి యొక్క ఆశీస్సులు తీసుకొని పాలకాయతో కళ్ళు సాకాతో కుంకుమార్చన చేసి ప్రత్యేక ఆశీర్వాదాలు తీసుకుంటారని అన్నారు. ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే ఈ వేడుక ముందు ముందు రోజులో మరింత వైభవంగా జరుపుతామని, ప్రతి ఒక్కరి ఇంట సిరి సంపదలు, అష్ట ఐశ్వర్యాలు కలగాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆటపాటలతో అలరించి బీర్ల మేళం బంధువులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘం నాయకులు. బోనాల పండుగ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కురుమ సంఘం కుటుంబ సభ్యులు, బిర్లా మేళం బంధువులు, తదితరులు పాల్గొన్నారు.



## కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

- గందె సంపత్ త్వరగా కోలుకోవాలి
- కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయం కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి

**జయభేరి, కొండమల్లేపల్లి :**



కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సేవల అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి పట్టణానికి గంది సంపత్ అనే యువకుడు స్పైనోసెరెబెల్లార్ అటాక్సియా (ఎస్ సి ఏ) అనే జన్యు సంబంధిత వ్యాధితో గత ఐదు సంవత్సరాలుగా బాధపడుతున్నాడు. తనది పేద కుటుంబం కావడంతో కెఎంపి హెల్పింగ్ హాండ్స్ ను ఆర్థిక సహాయం కోరారు. ఈ సందర్భంగా సోమవారం కెఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన నలభైవేల ( 40,000) రూపాయలను స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి చేతుల మీదుగా సంపత్ కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లక్ష మందిలో ఒకరిద్దరికి వచ్చే ఇలాంటి అరుదైన వ్యాధి రావడం బాధాకరమని సంపత్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కే.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ సేవలు అభినందనీయమని అన్నారు. పట్టణంలో ఆపదలో ఉన్నవారికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. మానవత్వంతో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన కెయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు చంద్రమౌళి, ఏరుకొండ రాము, కూన భానుచందర్, వద్య మంజుల ,అలుగుబెల్లి నాగార్జున రెడ్డి ,శివకుమార్, మహమ్మద్ లతీఫ్ ,దండు రవికుమార్ ,రామావత్ లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దంతాలపల్లి ఎస్సైపై చర్య తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేసిన మహిళలు

**జయభేరి, దంతాలపల్లి, ఆగస్టు 03 :**

మండలం దొనకొండ గ్రామంలో అంగన్వాడి ని టీచర్ ఆవుల మంజుల, హెల్పర్ వెంకటలక్ష్మి అంగన్వాడి సెంటర్ పనిచేస్తున్న సమయంలో మహిళలమైన మమ్ములను వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై దంతాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దంతలపెల్లి ఎస్సై రవి కుమార్ మహిళలని కూడా చూడకుండా దుర్భాషలాడుతూ నిలబెట్టి అవమానపరుస్తూ పోలీస్ స్టేషన్ ఆయన చాంబర్ మమ్మల్ని మా భర్తలని నానా బూతులు చిట్టి అవమానపరిచిన విషయంపై సంబంధిత జిల్లా ఎస్పీ కార్యాలయానికి చరవాణి ద్వారా ఫిర్యాదు చేయడం అనంతరం తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణేష్ కు పిటిషన్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని వేధించిన వ్యక్తిపై కేసు పెట్టమని అడిగితే మీపై మీ భర్తలపై కేసు పెడతానని మీరేమన్నంత సుఖమా అని అనుచిత వ్యాఖ్యలు అవమానపరిచి మహిళలమైన మమ్ములను అవమానపరిచిన, మా భర్తను తొక్కి చంపుతానంటూ బహిరంగ అందరి ముందు అవమానపరిచి మా మనోభావాలు దెబ్బతీసిన ఎస్సై సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకపోతే మహాత్మా అత్యల్లే శరణ్యమని వారు తెలియజేశారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలతో గ్రామాల్లో అభివృద్ధి వెలుగులు




**జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 03 :**

స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ రాగుల లక్ష్మి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామంలో బాలవికాస సంస్థ ఆదర్శ గ్రామ నిర్మాణంలో భాగంగా గ్రామసభను గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలవికాస సంస్థ 4 శతాబ్దాలుగా సామాజిక అభివృద్ధి పథకాలను చేపడుతూ, పథకాల నిర్వహణకు ముందు జన నిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాల్లో స్థిరమైన మార్పును అభివృద్ధిని సాధిస్తూ, కకులమ, వర్గాలకు అతీతంగా ప్రజల భాగస్వామ్యంతో పథకాలను రూపొందిస్తున్నట్టు తెలిపారు. బాల వికాస సంస్థ ఆదర్శ గ్రామ పథకం మేనేజర్ వసంత మాట్లాడుతూ ఆదర్శ గ్రామం అంటే రోడ్లు, భవనాలు, నిర్మించుకోవడం కాదని వినూత్న కార్యకలాపాలను చేపడుతూ క్రమశిక్షణతో గ్రామ ప్రజలందరూ కట్టుబాట్లు, నియమాలు, పద్ధతులు, పెట్టుకొని వాటిని పాటిస్తూ ఊరంతా కలిసి ఒకే మాట, ఒకే బాట, ఐక్యంతో ఉంటే ఆదర్శ గ్రామం సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ధార మహేందర్, బాల వికాస సంస్థ కోఆర్డినేటర్ రమేష్, డెవలప్మెంట్ ఏజెంట్ కృష్ణ, ఉప సర్పంచ్ శీను, వార్డు సభ్యులు గుర్రాల ప్రశాంత్, నరేష్, యాదలక్ష్మి, శ్రీశైలం, శిరీష, విజయలక్ష్మి, కళ్యాణి, గ్రామస్తులు, మహిళలు యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులంలో ఫుడ్ పాయిజన్

- 25 మంది విద్యార్థినులకు అస్వస్థత

**జయభేరి, వరంగల్ :**

వర్ధన్నపేట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో రాత్రి కలుషిత ఆహారం తిని 25 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థినులను వెంటనే చికిత్స నిమిత్తం వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరచూ గురుకులాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడంపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా అధిక ఆదాయం అందించే లాభదాయక పంట

■ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

జయభేరి, చింతపల్లి :



నల్లగొండ జిల్లా ఉద్యానవన (హార్టికల్చర్) శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం చింతపల్లి మండలం గడియ గౌరారం X రోడ్ వద్ద రైతు అల్వాల యాదయ్య పొలంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సంబంధిత అధికారులతో కలిసి ఆయిల్ ఫామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆయిల్ ఫామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తోందన్నారు. వంటనూనెల దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడంతో పాటు రైతులకు స్థిరమైన, అధిక ఆదాయాన్ని అందించే పంటగా ఆయిల్ ఫామ్ నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలం పాటు నిరంతర ఆదాయం లభిస్తుందని, మార్కెట్లో మంచి డిమాండ్ ఉండటంతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. నాణ్యమైన మొక్కల పంపిణీ, సాంకేతిక సలహాలు, సాగు నిర్వహణలో అవసరమైన మార్గదర్శకాలను ఉద్యానవన శాఖ ద్వారా ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. నీటి వనరులు ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు మొగ్గు చూపితే భవిష్యత్తులో ఆర్థికంగా మరింత బలపడతారని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటూనే, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం, సాగునీటి సౌకర్యాల మెరుగుదల, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి, రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో కూడా వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారాలంటే సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ అవకాశాలు ఉన్న ప్రత్యామ్నాయ పంటలను కూడా రైతులు సాగు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల గిరి, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ హరినాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కండ్లకోయలో ఘనంగా బోనాల వేడుకలు

జయభేరి, మేడ్చల్ :

ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా 299వ డివిజన్ పరిధిలోని కండ్లకోయ పట్టణంలో గల పెద్దమ్మ ఆలయంలో భక్తి శ్రద్ధలతో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ ప్రజలు కులమతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కూడా వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కందాడి నరేందర్ రెడ్డి, కర్రోళ స్వామి, ఎస్. రవీందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎస్. కృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎస్. రాజేందర్ ముదిరాజ్, టీ. వెంకటేష్ ముదిరాజ్, టీ. శ్రీనివాస్ ముదిరాజ్, వై. ప్రభాకర్, పి. వీరాస్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు టీ. పెంటేష్ ముదిరాజ్, టీ. భిక్షపతి ముదిరాజ్, ఎస్. నరేందర్ ముదిరాజ్, కె. సత్యనారాయణ ముదిరాజ్, మత్స్యకార సంఘం అధ్యక్షుడు కె. శ్రీకాంత్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు జె. శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అల్లి సుధాకర్ ముదిరాజ్, డైరెక్టర్లు ఎస్. కిషోర్ ముదిరాజ్, టీ. బాబు ముదిరాజ్, సభ్యులు ఎ. శ్రీనివాస్ గౌడ్, కర్రోళ హరికృష్ణ, కర్రోళ సంతోష్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా బోనాల జాతర

■ భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు
■ ఆకట్టుకున్న పోతరాజుల సన్నివేశాలు

జయభేరి, షాద్ నగర్, ఆగస్టు 03 :



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గము ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా ఆటపాటలతో కన్నుల పండుగగా బోనాల జాతర వేడుక. తెలంగాణ రాష్ట్రంలో జరిగే ప్రత్యేకమైన పండుగ బోనాల జాతర. బోనాల పండుగ సందర్భంగా నాగులపల్లి గ్రామంలో ఆటపాటలతో పోతరాజుల సన్నివేశాలతో తెలంగాణ వైభవాన్ని చూపే విధంగా ఎంతో ఆకర్షణీయంగా ప్రతి ఇంటింటికి సాంప్రదాయ వస్త్రాలతో ప్రతి ఇంటి ఆడపడుచు బోనం ఎత్తుకున్నరు. వారి ముందు పోతరాజుల విన్యాసాలు చూస్తూ పూనకాలతో శివసత్తుల ఆటలతో ఎంతో పవిత్రతతో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, పాలకమండలి నాయకులు మాట్లాడుతూ..... ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా అందరం కలిసి మెలిసి బోనాల జాతర వేడుక జరుపుకోవడం ఎంతో ఆనందకరమని అన్నారు. అమ్మలగన్న అమ్మ మన అమ్మవారు ఆదిశక్తి పరాశక్తి గ్రామాన్ని ఎల్లవేళలా సిరి సంపదలతో, సకల సంతోషాలతో ఆమె అనుగ్రహం ఎల్లప్పుడూ నాగులపల్లికి గ్రామానికి ఉండాలని వేడుకున్నారు. ప్రతి ఇంటింటా కన్నుల పండుగగా అందరం కలిసికట్టుగా బోనాల పండుగ జాతర జరుపుకోవడం తమకు ఎంతో ఆనందాన్ని కలగజేసిందని, బంధుమిత్రులతో పాటు ప్రతి ఒక్కరూ బోనాల వేడుకలో పాల్గొని హలాయి బలాయి చేసుకుని, ఎంతో ఆప్యాయంగా పలకరించుకుంటూ తెలంగాణ వైభవాన్ని చాటే విధంగా అందరి వస్త్రధారణ ఉండడం చూడ చక్కగా, చూడ ముచ్చటగా అనిపించిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహించే ఈ బోనాల పండుగ ప్రతి ఒక్క కుటుంబంలో సిరిసంపదలు కలగాలని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వారి ఆశీస్సులతో వారు అనుకున్న విద్య, ఉద్యోగ, వ్యాపార అనేక రంగాలలో అందరూ రాణించి నాగులపల్లి గ్రామం ఒక ఆదర్శ గ్రామంగా అమ్మవారి కృప వల్ల వెలుగులతో వెలగాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారికి బోనం సమర్పించి కుంకుమార్చనలు చేసి పాలకాయలతో పసుపు బండారుతో వైభవంగా వస్త్రాలంకరణ చేయడం జరిగిందని అన్నారు.



**అలరించిన పోతరాజుల నాట్యం**

బోనాల జాతరలో పోతరాజుల సన్నివేశాలు ఎంతో ప్రత్యేకంగా ఆటపాటలతో అంగరంగ వైభవంగా అలంకరణతో ఆకట్టుకున్నారు. వారి వేషధారణ ఎంతో ప్రత్యేకంగా అమ్మవారి పూనాకాలతో నాట్యంలో లీనమైపోయారు. బోనం ఎత్తుకున్న ఆడపడుచు పోతరాజుల సన్నివేశాలతో పూనకాలతో శిగమూగారు. ఒకరు కారు ఇద్దరు కాదు ఏకంగా ఎనిమిది మంది పోతరాజులు గ్రామం మొత్తంలో వారి నాట్యంతో ఒక ప్రత్యేక వైభవాన్ని చూపారు. ఈ వేడుకలో గ్రామ పెద్దలు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘం మహిళలు, గ్రామ యువకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల ఆధ్వర్యంలో గొర్లి పుట్టినరోజు వేడుకలు



జయభేరి, పరవాడ:

మండల కేంద్రం అయ్యిన పరవాడలో గొర్లివాని పాలెం మాజీ సర్పంచ్, పెందుర్తి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ గొర్లి కనకరావు పుట్టినరోజు సందర్భంగా పైడితల్లి అమ్మవారు గుడి దగ్గర సోమవారం పరవాడ టీడీపీ నేతలు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి అట్ట సన్యాసి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అఖండ మెజారిటీ తో గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వర్రి చంద్రశేఖర్, పైలా బుజ్జి, పైలా కృష్ణ, గండి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డు అభివృద్ధికి శ్రీకారం

■ రాజా బొల్లారం తండాలో రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

జయభేరి, మేడ్చల్ :



ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు రాజా బొల్లారం తండాలో రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ మురుగు కాలువ (అండర్ గ్రౌండ్ డ్రైనేజ్) నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లంపేట పురపాలక సంఘం చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ నాయక్, వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పీ. దుర్గా ప్రసాద్, 4వ వార్డు కౌన్సిలర్ మాలోతు శాంతి రాజు నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాలోతు శాంతి రాజు నాయక్ మాట్లాడుతూ రాజా బొల్లారం తండా ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించాలనే లక్ష్యంతో రూ.10 లక్షల వ్యయంతో భూగర్భ మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఈ పనులు పూర్తయితే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లంపేట మున్సిపాలిటీ కట్టుబడి ఉందని వార్డు అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా చేపట్టి ప్రజల సహకారంతో పూర్తి చేస్తాం అన్నారు. అభివృద్ధి కార్యక్రమానికి సహకరించిన చైర్‌పర్సన్ లావుడ్యా శ్రీదేవి రమేష్ నాయక్, వైస్ చైర్‌పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి, కమిషనర్ ఎన్. కృష్ణా రెడ్డి, ఏఈ పీ. దుర్గా ప్రసాద్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, వార్డు ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్వతి తరియా, విగ్నేశ్వర్ రెడ్డి, వేణు గౌడ్, సురేష్ రెడ్డి, భాస్కర్, వరలక్ష్మి సురేందర్, నిశిత రెడ్డి, మహేశ్వరి రాజేష్, నాయకులు ఆకాష్ నాయక్, వెంకటేష్, వార్డు ఆఫీసర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

■ జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు

జయభేరి, కమాన్ పూర్:

పరిసరాల పరిశుభ్రత పచ్చదనం, ప్రతి ఒక్కరి బాధ్యత అని జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆకుల సంజీవరావు పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీఓ ప్రియాంక, గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణతో కలిసి ప్రారంభించి, గ్రామంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలను తమ పిల్లల వలే నాటి, సంరక్షించుకోవాలని కోరారు. పచ్చదనంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వారితో గ్రామ ఉప సర్పంచ్, చొప్పరి శేఖర్ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హితమ్ 2026 గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

■ ఏఐతో కాదు... మీ గత ప్రతిభతోనే పోటీ పడండి:- వి.వి. లక్ష్మీనారాయణ

జయభేరి, మేడ్చల్ :



హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (హితమ్) 2026 బ్యాచ్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలను గౌడవెల్లిలోని తారా కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించింది. హితమ్ 25 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యా ప్రస్థానంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ సీబీఐ జాయింట్ డైరెక్టర్, మహారాష్ట్ర మాజీ అదనపు డీజీపీ వి.వి. లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హితమ్ గవర్నింగ్ బాడీ చైర్మన్ ప్రొఫెసర్ సంజయ్ ధాండే, డైరెక్టర్ డా. జి.కె. విశ్వనాథ్, ప్రిన్సిపాల్ డా. అరవింద్ ఎస్‌తో పాటు అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.వి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో యువత భయపడకుండా దానిని నేర్చుకోవడానికి సృజనాత్మకత పెంపొందించుకోవడానికి వినియోగించుకోవాలని సూచించారు. ఏఐతో పోటీ పడొద్దు మీ గత ప్రతిభను అధిగమించేలా ప్రయత్నించండి అని పిలుపునిచ్చారు. సాంకేతిక నైపుణ్యాలతో పాటు మానవీయ, భావోద్వేగ, నైతిక విలువలు కూడా విజయానికి అవసరమని పేర్కొన్నారు. యువత ప్రతిరోజూ 40 నుంచి 45 నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించాలని, పుస్తక పఠనం, ధ్యానం, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచ్ టాపర్లు, ఓవరాల్ బ్యాచ్ టాపర్లను సత్కరించి, అనంతరం విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.



## ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు

■ సకాలంలో స్పందించిన 108 సిబ్బంది

జయభేరి, మేడ్చల్ :

ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటనలో తండ్రితో పాటు ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన చింతల శ్రీనివాస్ (37) ఇంట్లో గ్యాస్ సిలిండర్ మారుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో శ్రీనివాస్‌తో పాటు ఆయన కుమార్తెలు ప్రవళిక (14), హరిప్రియ (10), కుమారుడు విక్రాంత్ (6) గాయపడ్డారు. పేలుడు శబ్దం విన్న స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మేడ్చల్ 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ సీతారాం, పైలట్ బాలకృష్ణ ఘటన స్థలానికి చేరుకుని ఈఆర్‌సీపీ డా. చక్రవర్తి సూచనల మేరకు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో వేగంగా స్పందించి బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించిన 108 సిబ్బంది ఈఎంటీ సీతారాం, పైలట్ బాలకృష్ణ సేవలను స్థానికులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం క్షతగాత్రులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది.


## బీజేపీ నాయకుడు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



జయభేరి, మేడ్చల్ :

బీజేపీ మేడ్చల్ సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు మేడ్చల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ జగన్ గౌడ్ మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న అంకితభావం కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. సమాజ సేవనే లక్ష్యంగా తీసుకుని యువతకు ఆదర్శంగా నిలుస్తున్న శ్రీనివాస్ గౌడ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షు పొందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పార్టీకి, సమాజానికి విశిష్ట సేవలు అందించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, హేమలత రెడ్డి, సుధాకర్ రెడ్డి, చీర్ల సత్యనారాయణ, ఉప్పరిపల్లి మహేశ్, బొంది సుధాకర్ గౌడ్, అరవింద్, నర్సింగ్, నవీన్ గౌడ్, చారి తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ఏర్పాట్లు పూర్తి చేయాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతి



జయభేరి, మేడ్చల్:

పూడూర్-కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఈ నెల 16న జరగనున్న బోనాల మహోత్సవాలను పురస్కరించుకుని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని మేడ్చల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌కు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ స్థానిక నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో గ్రామానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రధాన రహదారులను తక్షణమే మరమ్మతు చేయాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్, బీఆర్ఎస్ నాయకులు నడికొప్పు నాగరాజు, నరేష్, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సహోద్యోగి కుటుంబానికి అండగా నిలిచిన ఐక్లీన్ ఉద్యోగులు

జయభేరి, మేడ్చల్ :

ఐక్లీన్ ఇంటిగ్రేటెడ్ క్లీన్‌రూమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్న రవీందర్ యాదవ్ గత నెల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తోటి ఉద్యోగులు మానవత్వాన్ని చాటుతూ ఆర్థిక అండగా నిలిచారు. ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.62,200 వేల నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సహోద్యోగులు మాట్లాడుతూ రవీందర్ యాదవ్ ఎంతో కష్టపడుతూ అందరితో ఆప్యాయంగా మెలిగే వ్యక్తి అని ఆయన అకాల మరణం మమ్మల్ని తీవ్రంగా కలచివేసిందాని అన్నారు. ఈ విరాళం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు అని రవీందర్ కుటుంబానికి మేమంతా అండగా ఉన్నామనే భరోసా అని పేర్కొన్నారు. అనంతరం రవీందర్ యాదవ్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సంస్థకు చెందిన పలువురు ఉద్యోగులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



## మహిళల అభివృద్ధికి కొత్త వేదిక.. సమైక్య భవనానికి భూమి పూజ

✍ జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 03 :

తుర్కపల్లి మండలం చోక్ల తండా గ్రామపంచాయతీ లో మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ భూక్య రాజారాం నాయక్ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, ఉపసర్పంచ్ భూక్య కిషన్, వార్డు సభ్యులు భూక్య సునీత, భూక్య స్వాతి, భూక్య రాజశేఖర్, సభావత్ సునీత, భూక్య చందర్, పిఎసిఎస్ డైరెక్టర్లు జాగిల్లపురం సతీష్, బానోతు వినోద్ నాయక్, పంచాయితీ కార్యదర్శి కొండయ్య, ఏపీఎం రమణ ,వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య పిక్లా, సమభావన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లిపాలు ప్రాముఖ్యతపై అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం



✍ జయభేరి, పరవాడ:

ఆగస్టు నెల 1 నుండి 7 వరకు జరిగే తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పరవాడ సెక్టార్ పరిధిలో ఉన్న బొద్దపువానిపాలెం అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ ఏ శ్యామల కుమారి ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకి హాజరైన తల్లులకు ముర్రుపాలు మరియు తల్లిపాలు ప్రాముఖ్యతను వివరిస్తూ ముర్రుపాలు బిడ్డకి ప్రథమటీకా అని పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు పట్టించాలని తల్లి బిడ్డకి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని పోత ఇవ్వకూడదని అలాగే ఆరు నెలలు నిండిన వెంటనే తల్లిపాలుతో పాటు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం పిల్లలకి పెట్టాలని అలాగే తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి బిడ్డకి కలిగే ప్రయోజనాలు పాలు ఇవ్వకపోవడం వల్ల తల్లికి బిడ్డకి కలిగే నష్టాలు వివరించారు అలాగే తల్లి ఉద్యోగానికి వెళ్ళిన సరే బయట పనులకు వెళ్లిన సరే పాలు పిండి పట్టాలని తల్లిపాలు బయట పెడితే 24 గంటల పాటు ఫ్రిడ్జ్ లో పెడితే నాలుగు రోజుల వరకు నిల్వ ఉంటాయని వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త అంగన్వాడి బి జానకి, అంగన్వాడీ ఆయా ధనలక్ష్మి ఆశ కార్యకర్త ఎన్ దేవి పిల్లల తల్లులు, గర్భవతులు,బాలింతలు పాల్గొన్నారు

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలం సమావేశం



✍ జయభేరి, పరవాడ:

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ పంచాయతీ పైడితల్లి అమ్మవారు దేవాలయంలో పరవాడ మండలం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా సహకన్వీనర్ పెదపాటి కృష్ణవేణి మాట్లాడుతూ ఆగస్టు మాసంలో చేయవలసిన పనులు జరిగే కార్యక్రమాలు గురించి ఆషాఢ మాసంలో అమ్మవారికి సారి కార్యక్రమంపై గ్రామంలో ఉండే అందరూ భక్తులు కలిసి అమ్మవారికి సారి సమర్పించలని ఈ కార్యక్రమంలో గ్రామస్తులందరూ కలిసి ధార్మిక దృష్టితో పనిచేయాలని ఆషాడం మాసంలో గోరింటాకు ప్రత్యేకమైన స్థానం పురాణాల్లో వేదాలలో ఉందని అన్నారు ఆలాగే గోరింటాకు గురించి సంస్కృతి సాంప్రదాయాలు గురించి వివరించారు.గ్రామంలో దేవాలయం కేంద్రంగా హాస్టల్ లో బాలికలకు ధార్మిక జట్టు సభ్యులు మాతృమూర్తులు కలిసి గోరింటాకు కార్యక్రమం చేయాలని అని అన్నారు. అనంతరం పరవాడ ఖండం కన్వీనర్ మల్లిమడుగు నాగప్రేరాజు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ధార్మిక జట్టు ఏర్పాటు చేయాలని వారానికి దేవాలయం కేంద్రంగా ఒకటి రెండు సార్లు ఆ గ్రామంలో ఉండే వాళ్ళు పిలుచుకొని భజన సత్సంగం ఏర్పాటు చేసికొని కుటుంబం విషయాలు, అందరూ కలిసి భజన చేయాలని, ఆత్మీయ బంధువులు కలవడం, గ్రామంలో ఎవరై అనారోగ్యం ఉంటే ఇంటి వెళ్ళి కుటుంబం ఆరోగ్యం గురించి మాట్లాడం చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో పరవాడ మండలం మహిళా కన్వీనర్ బొద్దపు నూకరత్నం, సహకన్వీనర్ బి పూర్ణ, ఎ ముత్యాలమ్మ, కె భవానీ, కె వరలక్ష్మి, మండలం కన్వీనర్ డి సంజీవరావు, సహకన్వీనర్ పైల శ్రీను, ఎర్ర అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల మెరుపు సమ్మె

✍ జయభేరి, హైదరాబాద్ :

ఇందిరా పార్క్ చౌరస్తాలో నిరుద్యోగులు ల మెరుపు ధర్నాకు దిగారు. 7,437 పోస్టులతో కాకుండా 19 వేల పోలీస్ ఉద్యోగాలకు మరో నోటిఫికేషన్ విడుదల చేయాలి . పోలీస్ ఉద్యోగాల వయోపరిమితి పెంచాలంటూ డిమాండ్ చేసారు. నోటిఫికేషన్ ఆలస్యంతో వేలాది మంది అభ్యర్థులు వయోపరిమితి దాటిపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. పోలీస్ నోటిఫికేషన్లో కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్సై పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేసారు. దరఖాస్తు రుసుమును వెంటనే తగ్గించాలని, తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నిరుద్యోగుల హెచ్చరించారు.

# మూడు రోజుల్లో రెస్కో సీపీడబ్ల్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి. ప్రసాద్ హామీ

✍ జయభేరి, అనకాపల్లి :



అనకాపల్లి రెస్కో సీపీడబ్ల్యూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మూడు రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్ఇసిఎస్ ఎండిగా కొనసాగుతున్న ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి. ప్రసాద్ స్పష్టం చేశారు. జూలై నెల వేతనాల్లో ముందస్తు సమాచారం లేకుండా ఏకపక్షంగా కోత విధించడాన్ని నిరసిస్తూ రెస్కో సీపీడబ్ల్యూ ఉద్యోగులు విధులను బహిష్కరించి రెండు రోజులుగా ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.రెస్కో చైర్పర్సన్గా ఉన్న జిల్లా కలెక్టర్కు తెలియకుండానే ఎస్ఏఓ,ఎస్ఈలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడంపై ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తక్షణమే స్పందించి ఉద్యోగుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆందోళనకు మద్దతుగా ఏఐటీయూసీ నాయకులు రాజాన దొరబాబు, సీఐటీయూ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, శ్రీనివాసరావులు పాల్గొని ధర్నాకు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. అనంతరం ఉద్యోగ యూనియన్ నాయకులతో ఎస్ఈ ప్రసాద్ సుదీర్ఘ చర్చలు జరిపారు.ఈ సందర్భంగా ఉద్యోగులు తమ ప్రధాన డిమాండ్లను ఎస్ఈ ముందు ఉంచారు కోత విధించిన జులై నెల జీతాలను తక్షణమే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలి.12% ప్రొవిడెంట్ ఫండ్ అమలు చేయడంతో పాటు 5 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ వర్తింపజేయాలి.రిటైర్డ్ అయిన సీపీడబ్ల్యూ ఉద్యోగులకు తక్షణమే గ్రాట్యుటీ అందజేయాలి.ఉద్యోగ భద్రత,పెయిడ్ హాలిడేస్,మెడికల్ లీవ్లు మంజూరు చేయాలని 2014 బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తీర్మానం ప్రకారం 229 పోస్టులను భర్తీ చేయాలని విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని సిపిడబ్ల్యూ ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ, ఉద్యోగులందరి డేట్ ఆఫ్ జాయినింగ్ వివరాలను ప్రకటించాలని తెలియజేసారు. కార్మికుల డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన ఎస్ఈ జి. ప్రసాద్ మాట్లాడుతూ ఈ అంశాలన్నింటినీ ఈపీడీసీఎల్ సిఎండి దృష్టికి తీసుకెళ్లి మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్ఈ హామీతో ఉద్యోగులు ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.ఈ కార్యక్రమంలో సిపిడబ్ల్యూ యూనియన్ నాయకులు సిద్ధా గోవింద్,దొడ్డి వెంకట్, బండారు వెంకటరమణ,కె సురేష్,బోకం జగన్నాథరావు,రెడ్డి నాయుడు,సిపిడబ్ల్యు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రచార జాతాలను జయప్రదం చేసి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

✍ జయభేరి, తుర్కపల్లి, ఆగస్టు 03 :



కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు జరిగే ప్రచార జాతలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల కేంద్రంలో నాగపురి నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో గోరంగా విఫలమయిందని అన్నారు.

దేశంలో పెట్రోల్ ,డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచి దాని వలన నిత్యవసర ధరలు అధికంగా పెరగడం వలన పేదలు, మధ్యతరగతి కుటుంబాలు కొనుక్కొని తినని పరిస్థితులు ఏర్పడ్డాయని విద్యా ఆరోగ్యం ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నాయని, వీటిని పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులోకి తేవాలని, రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర కోసం చట్టబద్రత కల్పించాలని, చదువుకున్న ప్రతి యువకుడికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ల బిల్లు తక్షణమే అమలు చేసి రాబోవునటువంటి సార్వత్రిక ఎన్నికల్లో మహిళలు పోటీ చేసే విధంగా చట్టం తీసుకురావాలని, బ్యాలెట్ పేపర్ పద్ధతి లోనే ఎన్నికలు పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఈనెల 6 నుండి 14వ తేదీ వరకు జరిగే జాతరను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య, సిపిఐ మాజీ మండల కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ, బొట్టు భూమయ్య, దాసరి బాలయ్య, ధోనికని మల్లయ్య, సిల్వేరు స్వరూప, కసిర బోయిన బక్కయ్య, ఆకుల బాలకృష్ణ, నాగపురి నరసింహ పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఈసీఈఏ - 3045 రాష్ట్ర అధ్యక్షుడు కాశీ మధుబాబు డిమాండ్
- హామీలు అమలు కాకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధం

✍ జయభేరి, పరవాడ:





ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఏఈసీఈఏ 3045 రాష్ట్ర అధ్యక్షులు కాశీ మధుబాబు ఆధ్వర్యంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర సదస్సు ఆదివారం విజయవాడలో నిర్వహించారు .ఈ సందర్భంగా ఏఈసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కాశీ మధుబాబు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. మూడో పార్టీ కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి తెలంగాణ తరహాలో డైరెక్ట్ పేమెంట్ అమలు చేయాలని కోరారు.సమాన పనికి సమాన వేతనం గ్రాట్యుటీ వైద్య సదుపాయాలు, రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించాలని డిప్లొమా ఇంజనీర్లు, జేఈలు, ఎఐఈ, డీఈ అర్హతలు కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు విద్యార్హతలకు అనుగుణంగా సీనియర్, హైలీ సీనియర్ వేతనాలు అమలు చేయాలని ఏపీట్రాన్స్ కో, ఏపీజెన్ కో, డిస్కంలలో వేలాది ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదని ఫీల్డ్ సిబ్బంది కొరతతో పని భారం పెరుగుతోంది అన్నారు. సిసిడి లైన్స్ గ్యాంగ్, ఎంఆర్ఐ, డిఆర్ఓ కార్మికులకు మెరుగైన భద్రతా చర్యలు, రూ. 10 లక్షల వైద్య బీమా తగిన సిబ్బంది నియామకం చేపట్టాలి అని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. డైరెక్ట్ పేమెంట్ ,సమాన వేతనాలపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించి, అవసరమైతే ఇతర ఉద్యోగ సంఘాలతో కలిసి సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## పైప్లైన్ పనులను వెంటనే ప్రారంభించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, కాప్రా :



కాప్రా డివిజన్ పరిధిలోని రాజీవ్ ఎన్క్లేవ్, గోపాల్ రెడ్డి నగర్ ప్రాంతాల్లో నూతన మురుగునీటి (సీవర్) పైప్లైన్ పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (HMWSSB) అధికారులు సమర్పించిన అంచనాల ప్రకారం రూ.63 లక్షలు, రూ.67 లక్షలతో మొత్తం రూ.1.30 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీవర్ పైప్లైన్ పనులు చేపట్టేందుకు అవసరమైన కంట్రోల్డ్ బ్లాస్టింగ్ అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరి సీపీ సుమతిని (IPS) ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే సంబంధిత సీఐతో మాట్లాడి, పనుల నిర్వహణ సమయంలో స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్, భద్రత, ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ప్రజల దశాబ్దాలుగా ఉన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ఈ పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## హితమ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ ఓరియెంటేషన్–2026

✍ జయభేరి, మేడ్చల్ :

హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ (హితమ్)లో ఫ్రెషర్స్ ఓరియెంటేషన్-2026 కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు హితమ్ కుటుంబంలో ఆత్మీయ స్వాగతం పలుకుతూ సంస్థ విద్యా విధానం, విద్యార్థి కేంద్రిత బోధన, అంతర్జాతీయ అవకాశాలు, కెరీర్ అభివృద్ధి కార్యక్రమాలను పరిచయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఎం. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, నిజాయితీ, నిరంతర అభ్యాసాన్ని జీవితంలో భాగంగా చేసుకోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలు, వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరం అని, నేటి పోటీ ప్రపంచంలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. విద్య అనేది ఉద్యోగం పొందడానికే కాకుండా సమాజానికి సేవ చేసే బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి దోహదం చేస్తాయని అన్నారు. అలాగే లక్ష్యసాధనలో కష్టపడే తత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మొదటి రోజు నుంచే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే భవిష్యత్తులో గొప్ప విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థినులకు స్కాలర్షిప్‌లు అందజేయడం విశేషంగా నిలిచింది. అనంతరం విద్యార్థులకు విద్యా వ్యవస్థ, విద్యార్థి సహాయ సేవలు, మానసిక ఆరోగ్యం, కెరీర్ ప్రణాళిక, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. విదేశీ విద్య, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హితమ్ డైరెక్టర్ డా. జి.కె. విశ్వనాథ్, గవర్నింగ్ బాడీ సభ్యురాలు నిర్మల సాంబమూర్తి, చైర్మన్ ప్రొఫెసర్ సంజయ్ ధాండే తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



✍ జయభేరి, ఉప్పల్ :

హెచ్ఎంటి నగర్ డివిజన్‌లో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరో కీలక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హెచ్ఎంటి నగర్ డివిజన్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ముందు వీధితో పాటు ఇందిరానగర్ వీధి నెంబర్-3లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భూమి పూజ నిర్వహించి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం కల్పించడం, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, డీజీఎం వేణుగోపాల్, మేనేజర్ రోహిత్తో పాటు స్థానిక ప్రజలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.



# పీరియడ్స్ టైమ్‌లో చేసే వర్కవుట్స్

## అవి చేయవద్దంటున్న నిపుణులు

నెలసరి సమయంలో వ్యాయామం చేయాలా వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం నెలసరి సమయంలో తేలికపాటి , సరైన వ్యాయామాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అయితే తీవ్రమైన వ్యాయామాలకు దూరంగా ఉండటం ఉత్తమం. రుతుక్రమ సమయంలో శరీరం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. ఇది కేవలం ఆహారానికి సంబంధించిన విషయం మాత్రమే కాదు, వ్యాయామం పట్ల కూడా దృష్టి సారించాలి. అంతర్జాతీయ యోగా దినోత్సవం సమీపిస్తోంది. రుతుక్రమ సమయంలో ఏ యోగాసనాలు వేయవచ్చు.వేటిని నివారించాలి అనే విషయాలు మీకు తెలుసా? గోల్డ్ మెడలిస్ట్ శిల్పా దాస్ దీనికి సంబంధించిన వివరాలను పంచుకుంటున్నారు. రుతుక్రమ సమయంలో మీరు నడక, పరుగు, ఫ్రీహ్యాండ్ వ్యాయామాలు, స్కిప్పింగ్ (జంపింగ్ రోప్), బరువులు ఎత్తడం, సైక్లింగ్ వంటి మీకు నచ్చిన ఏ రకమైన వ్యాయామాన్నైనా చేయవచ్చని శిల్పా దాస్ చెబుతున్నారు. న్యూస్18 బెంగాల్ కథనం ప్రకారం క్రంచెస్, లంజెస్, పైలేట్స్ ,యోగా వంటివి కూడా ఇందులో ఎంపికలే. వీటిని మితంగా లేదా తీవ్రమైన స్థాయిలో కూడా చేయవచ్చు.

మీకు శారీరకంగా బాగా అనిపిస్తున్నంత వరకు, మీరు ఎలాంటి వ్యాయామమైనా చేయవచ్చు. ఈ ప్రత్యేక రోజుల్లో, మీకు చేయడానికి సౌకర్యవంతంగా అనిపించే వ్యాయామాలను ఎంచుకోండి. మీరు చాలా అలసటగా లేదా నీరసంగా అనిపిస్తే నెలసరి సమయంలో అధిక వ్యాయామానికి దూరంగా ఉండటం మంచిది. వ్యాయామం మీ శరీరానికే కాకుండా మీ మనసుకు కూడా మేలు చేస్తుంది. క్రమం తప్పని వ్యాయామం ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడానికి, బాగా నిద్రపోవడానికి , చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. క్రమం తప్పని వ్యాయామ దినచర్యను పాటించడం వల్ల నెలసరి తలనొప్పులు, నడుము నొప్పులు వంటివాటిని నివారించవచ్చు.

ఇది పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలను నిర్వహించడాన్ని సులభతరం చేస్తుంది. అలాగే ఇది శరీరం అంతటా రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తుంది. అందువల్ల రుతుక్రమ సమయంలో కేవలం పడుకోవడం లేదా కూర్చోవడం కంటే, ఏదైనా శారీరక కార్యకలాపాల్లో పాల్గొనడం అన్ని విధాలా ఆరోగ్యకరమైన అలవాటు. స్త్రీ రోగ నిపుణురాలు డాక్టర్ శాశ్వత మండల్ చెప్పిన దాని ప్రకారం అండాశయాలకు సంబంధించిన నిర్దిష్ట సమస్యలు ఉన్నవారికి మాత్రమే తాడుతో గెంతుట (jumping rope) వంటి కొన్ని రకాల వ్యాయామాలు చేయవద్దని సూచించబడింది. అయితే రుతుక్రమ సమయంలో ఇతర రకాల వ్యాయామాలను మాత్రం చేయవచ్చు.

రుతుక్రమ సమయంలో కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో స్ట్రెచింగ్ లేదా తేలికపాటి యోగా, ముఖ్యంగా 'బాలాసన' అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి.'మార్జాలాసనం' ఇది కండరాల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుంది.

ప్రతి స్త్రీ శరీరం భిన్నంగా ఉంటుంది కాబట్టి శ్రమతో కూడిన వ్యాయామాలు లేదా అధిక ఒత్తిడిని నివారించి, వారి వారి శారీరక పరిస్థితికి అనుగుణంగా వ్యాయామం చేయాలి. రుతుస్రావం సమయంలో 30-40 నిమిషాల తేలికపాటి నడక రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది కడుపు నొప్పిని తగ్గించడానికి అద్భుతంగా పనిచేస్తుంది.



# పొద్దునే ప్రొటీన్ ఫుడ్

పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బొహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం.

శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

### పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా

ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి.ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి

రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### రాజ్మా పరాఠా, కప్పు పెరుగు

మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి.

### సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్

సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్

ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

### మొలక పెసర్లు ఓట్స్ చీలా

ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.



# హార్ట్ ఎటాక్‌కు ముందు ఫైనల్ వార్నింగ్స్ ఇవే..!

## శరీరంలో ఈ మార్పులు కనిపిస్తే అస్సలు లైట్ తీసుకోవద్దు

హార్ట్ ఎటాక్ ముందు ఛాతినొప్పి, శ్వాసకోశ ఇబ్బంది, చెమటలు, తీవ్రమైన అలసట, జీర్ణ సమస్యలు వస్తాయని డాక్టర్ హెచ్చరిక, లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి


ప్రస్తుత ఆధునిక కాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలా మందిని హఠాత్తుగా కబళిస్తున్న మహమ్మారి హార్ట్ ఎటాక్ . ఒకప్పుడు యాభై, అరవై ఏళ్లు పైబడిన వారిలోనే ఈ సమస్య కనిపించేది, కానీ నేడు మారుతున్న జీవనశైలి, విపరీతమైన మానసిక ఒత్తిడి, జంక్ ఫుడ్స్ అలవాటు, నిద్రలేమి కారణంగా ఇరవై, ముప్పై ఏళ్ల యువత కూడా గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే చాలా మంది హార్ట్ ఎటాక్ అనేది అకస్మాత్తుగా వస్తుందని భావిస్తారు. విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్ రోబోటిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం, గుండెపోటు వచ్చే కొన్ని రోజుల ముందు లేదా కొన్ని గంటల ముందే మన శరీరం కొన్ని స్పష్టమైన ముందస్తు సంకేతాలను, ఫైనల్ వార్నింగ్స్‌ను ఇస్తుంది. వాటిని సరైన సమయంలో గుర్తించి అలర్ట్ అయితే ప్రాణాపాయం నుండి సులభంగా బయటపడవచ్చు అంటున్నారు.

గుండెపోటుకు సంబంధించి శరీరం ఇచ్చే మొదటి, అత్యంత ముఖ్యమైన సంకేతం ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి. ఛాతీ మధ్యభాగంలో విపరీతమైన ఒత్తిడి, ఎవరో గట్టిగా నొక్కి పట్టినట్టు ఉండటం లేదా మంటగా అనిపించడాన్ని అస్సలు తేలికగా తీసుకోకూడదు. చాలా మంది దీనిని సాధారణ గ్యాస్ సమస్య లేదా ఎసిడిటీ అని భ్రమపడి నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ నొప్పి కేవలం ఛాతీకే పరిమితం కాకుండా క్రమంగా ఎడమ చేయి, మెడ, దవడ, వెనుక భాగం వైపు పాకుతున్నట్టు అనిపిస్తే అది ఖచ్చితంగా గుండె జబ్బుకు సంకేతమేనని గ్రహించాలి. ఇటువంటి అసౌకర్యం పదే పదే వస్తుంటే ఆలస్యం చేయకుండా వెంటనే కార్డియాలజిస్ట్‌ను సంప్రదించడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

ఇక శరీరంలో వచ్చే రెండో ప్రధానమైన మార్పు.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అకస్మాత్తుగా విపరీతమైన చెమటలు పట్టడం. ఎలాంటి శారీరక శ్రమ చేయకపోయినా, ఏసీ గదిలో కూర్చున్నప్పటికీ ఒక్కసారిగా ఒళ్లంతా చల్లటి చెమటలు పట్టడం హార్ట్ ఎటాక్‌కు బలమైన సూచన. గుండెకు రక్తప్రసరణ సరిగ్గా అందనప్పుడు, అది రక్తాన్ని పంప్ చేయడానికి సాధారణం కంటే ఎక్కువ శ్రమించాల్సి వస్తుంది. దీనివల్ల శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడానికి మెదడు చెమట గ్రంథులను ప్రేరేపిస్తుంది. దీనితో పాటు ఊపిరి ఆడకపోవడం, కొద్ది దూరం నడిచినా గుండె వేగంగా కొట్టుకుంటూ పరుగు తీసినట్లు అనిపిస్తే గుండె ప్రమాదంలో ఉందని అర్థం.

ఇక మూడో, నాల్గో మార్పుల విషయానికి వస్తే.. తీవ్రమైన అలసట, మైకం, జీర్ణక్రియలో అకస్మాత్తుగా వచ్చే తేడాలు. రాత్రి వేళల్లో పర్ఫెక్ట్‌గా నిద్రపోయినప్పటికీ, పగటిపూట విపరీతమైన నీరసం, కాళ్లు చేతులు ఆడనంత అలసటగా అనిపించడం గుండె బలహీనతకు సంకేతం. ఎందుకంటే గుండె సరిగ్గా పనిచేయనప్పుడు మెదడుతో పాటు శరీరంలోని ఇతర అవయవాలకు ఆక్సిజన్ కలిగిన రక్తం సరిగ్గా అందదు. దీనివల్ల తల తిరగడం, కళ్లు బైర్లు కమ్మడం లేదా స్పృహ తప్పి పడిపోయే పరిస్థితులు వస్తాయి. అలాగే కొందరిలో హార్ట్ ఎటాక్‌కు ముందు వికారం, వాంతులు కావడం లేదా కడుపులో విపరీతమైన అసౌకర్యం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. గుండె అనేది మన ప్రాణానికి ఆధారం, అందుకే పైన పేర్కొన్న నాలుగు మార్పులలో ఏ ఒక్కటి మీ శరీరంలో కనిపించినా 'లైట్ ' తీసుకోవద్దు. ముఖ్యంగా బీపీ, షుగర్, ఊబకాయం ఉన్నవారు మరియు కుటుంబంలో గుండెజబ్బుల చరిత్ర ఉన్నవారు ఈ లక్షణాల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం చాలా అవసరం. అన్నింటి కంటే ముఖ్యంగా ఏటా ఒకసారి గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రాబోయే ముప్పును ముందే అడ్డుకోవచ్చు.

(సేకరణ : News 18)





# మహిళలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు..

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ చిత్రం 'టాక్సిక్' విడుదలకు ముందే భారీ అంచనాలను సొంతం చేసుకుంది. 'కేజీఎఫ్' సిరీస్ తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దేశవ్యాప్తంగా ఈ చిత్రంపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన 'తబాహీ' పాట సోషల్ మీడియాలో మంచి స్పందన తెచ్చుకున్నప్పటికీ, అందులో హీరో యశ్, హీరోయిన్ కియారా అద్వానీ మధ్య ఉన్న కొన్ని ఇంటిమేట్ సన్నివేశాలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. 'తబాహీ' పాట విడుదలైన తర్వాత సోషల్ మీడియాలో కియారా అద్వానీపై కొందరు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. వివాహం అయ్యాక, తల్లి అయిన తర్వాత ఇలాంటి సన్నివేశాల్లో నటించడం సరైందేనా అంటూ ప్రశ్నిస్తూ ఆమెను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేస్తున్నారు. కొందరు నెటిజన్లు ఆమె భర్త సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా ఖాతాల్లోకి వెళ్లి కూడా అసభ్యకర వ్యాఖ్యలు చేయడం వివాదానికి దారితీసింది. అయితే ఇదే పాటలో నటించిన యశ్‌కు కూడా వివాహం అయ్యి పిల్లలు ఉన్నప్పటికీ, ఆయనపై మాత్రం ఎలాంటి విమర్శలు చేయకుండా ప్రశంసించడం గమనార్హం. ఈ ద్వంద్వ వైఖరిపై సినీ వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ వివాదంపై తాజాగా స్పందించిన నటి హుమా ఖురేషి, మహిళలను మాత్రమే ఇలా టార్గెట్ చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఒక నటిగా పాత్రలో భాగంగా చేసిన సన్నివేశాలను వ్యక్తిగత జీవితంతో ముడిపెట్టి విమర్శించడం చాలా దురదృష్టకరం. మహిళలనే ఇలా వేధించడం అసహ్యంగా ఉంది. ఇలాంటి విమర్శలకు మాటలతో సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. మా సినిమానే ప్రేక్షకులకు సరైన సమాధానం చెబుతుంది. ఆగస్టు 26న విడుదలయ్యే 'టాక్సిక్' అందరికీ జవాబు ఇస్తుంది అని ఆమె స్పష్టం చేశారు.



# 'వారణాసి' తర్వాత మహేష్ నెక్స్ట్ డైరెక్టర్ ఎవరు..?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' షూటింగ్‌తో బిజీగా ఉన్నారు. అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ అడ్వెంచర్ యాక్షన్ డ్రామాపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకోగా, ఇంకా కొద్ది రోజుల షూటింగ్ మాత్రమే మిగిలి ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మహేష్ తదుపరి సినిమా ఎవరితో చేయబోతున్నారనే అంశం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రాజమౌళి సినిమాలు పూర్తి చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయనే విషయం తెలిసిందే. అయితే 'వారణాసి' తర్వాత మహేష్ ఎలాంటి కథను ఎంచుకుంటారు? ఏ దర్శకుడికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారు? అనే చర్చలు ఇప్పటికే ఇండస్ట్రీలో ఊపందుకున్నాయి. ముఖ్యంగా ఇద్దరు ప్రముఖ దర్శకుల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారిలో మొదటగా వినిపిస్తున్న పేరు సందీప్ రెడ్డి వంగా. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో తనదైన ముద్ర వేసిన సందీప్ ప్రస్తుతం ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తైన తర్వాత మహేష్ బాబుతో సినిమా చేయాలని భావిస్తున్నట్లు, ఇప్పటికే కథా చర్చలు కూడా ప్రారంభమైనట్లు ప్రచారం సాగుతోంది. మహేష్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పవర్‌ఫుల్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నారనే వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు యువ దర్శకుడు బుచ్చిబాబు సానా పేరు కూడా బలంగా వినిపిస్తోంది. 'ఉప్పెన'తో దర్శకుడిగా సంచలనం సృష్టించిన ఆయన, ఇటీవల రామ్ చరణ్‌తో తెరకెక్కించిన 'పెద్ది' సినిమాతో మరో భారీ విజయాన్ని అందుకున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విజయంతో బుచ్చిబాబు మార్కెట్ మరింత పెరగడంతో, ఇప్పుడు మహేష్ బాబుకు సరిపోయే కథను సిద్ధం చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. గ్రామీణ నేపథ్యం, బలమైన భావోద్వేగాలు, కమర్షియల్ అంశాలను సమపాళ్లలో మేళవించే కథలను తెరకెక్కించడంలో బుచ్చిబాబు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. అందుకే ఆయన చెప్పబోయే కథ మహేష్‌ను ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం మహేష్ బాబు తదుపరి ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ సందీప్ రెడ్డి వంగా, బుచ్చిబాబు సానా పేర్లు బలంగా వినిపిస్తుండటంతో అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. 'వారణాసి' విడుదల అనంతరం మహేష్ తన తదుపరి సినిమాపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ రెండు కాంబినేషన్లపై చిత్రబృందాలు లేదా మహేష్ బాబు నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో అభిమానులు అధికారిక ప్రకటన కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నాని సమర్పణలో నితిన్ కొత్త చిత్రం..



హీరోగా వరుస విజయాలతో దూసుకుపోతూనే, అభిరుచి గల చిత్రాలను నిర్మిస్తూ నిర్మాతగానూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు నేచురల్ స్టార్ నాని. ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. తాజాగా నాని సమర్పణలో హీరో నితిన్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న కొత్త చిత్రానికి 'అలియాస్ రుక్మిణీ' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినీ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రానికి యువ దర్శకుడు మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. కథలో కొత్తదనం, ఆసక్తికరమైన కాన్సెప్ట్ ఉన్నట్లు టైటిల్ గ్లింప్స్ ద్వారా మేకర్స్ హింట్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ వీడియోకు నాని అందించిన వాయిస్ ఓవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్లింప్స్ ప్రారంభంలో నితిన్ ఇంజినీరింగ్ పుస్తకాల మధ్య నిద్రపోతూ కనిపిస్తాడు. అయితే అతని ముందు కనిపించే పుస్తకాల పేర్లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'గరం గోపాల్', 'ఆమెకు ఆమెంటే ఇష్టం', 'వత్రం వెంకన్న' వంటి వినూత్న శీర్షికలతో ఉన్న పుస్తకాలను చూపిస్తూ వాటి రచయితగా 'రుక్మిణి' అనే పేరును ప్రస్తావిస్తారు. దీంతో ఈ రుక్మిణి ఎవరు? అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరుగుతుంది. ఆ సమయంలో నాని వాయిస్ ఓవర్‌లో రుక్మిణి గురించి వివరిస్తుండగా, చివర్లో నితిన్ "ఆమె నా భార్య" అని చెప్పడం గ్లింప్స్‌కు ఆసక్తికర ముగింపునిచ్చింది. ఈ ఒక్క డైలాగ్‌తోనే సినిమా కథపై మరింత క్యూరియాసిటీ పెరిగింది. 'అలియాస్ రుక్మిణి' అనే టైటిల్ వెనుక ఉన్న రహస్యం ఏమిటి? రుక్మిణీ పాత్ర కథలో ఎంత కీలకమనే అంశాలపై చర్చ మొదలైంది

# 'కాసుల కళ వేరే అంట.. అవి పూసుకు తిరగాలంటా'..



రమణారెడ్డి సోమ డైరెక్ట్ చేస్తున్న యూత్‌ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్ అమీర్ లోగ్ (Ameer Log). ఎంసీ హరి, మనోజ్, శశిధర్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రంలో వేదా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయి యోగి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్టు 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ నుంచి విడుదల చేస్తున్న ఒక్కో పాట సెపరేట్ స్టైల్‌లో సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. తాజాగా మేకర్స్ కాసుల కళ అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. రెక్కలు కదలాడందే చిక్కులు విడిపోవంట లెక్కలు సరితూగే వేళ.. పిక్కలు పరుగాడందే డొక్కలు నిదరోవంట.. కాసుల కళ వేరే అంటా.. అవి పూసుకు తిరగాలంటా అనే లిరిక్స్‌తో హైదరాబాద్‌లో కాసులు సంపాదనలో పడే కష్టాలు ఎలా ఉంటాయో కండ్లకు కట్టినట్టు చూపించనున్నట్టు విజువల్స్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ సాంగ్‌కు హైదరాబాదీలంతా కనెక్ట్ అవడం గ్యారంటీ అని లిరిక్స్ చెప్పకనే చెబుతున్నాయి. కాసుల కళ.. ఒకపాట కాదు.. మన జీవితంలో చాలా మందికి కనెక్ట్ అయ్యే ఒక ఎమోషన్ అంటూ రిలీజ్ చేసిన ఈ పాటపై మీరూ ఓ లుక్కేయండి. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన అవ్వల్ దావత్ సాంగ్‌తోపాటు హైదరాబాదీ ర్యాప్ స్టైల్‌లో సాగే 'సీదా హెలికాప్టర్ షాట్' సాంగ్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అమీర్ లోగ్ తెలుగు రాష్ట్రాల పంపిణీ హక్కులను టాలీవుడ్ యాక్టర్ రానాకు చెందిన స్పిరిట్ మీడియా సొంతం చేసుకుంది. హైదరాబాద్ గల్లీ బ్యాక్‌డ్రాప్‌లో ముగ్గురు స్నేహితుల మధ్య కథ నేపథ్యంలో కామెడీతోపాటు కంటెంట్‌ను నమ్మి వస్తున్న మూవీని అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నాడు.



# ఇండస్ట్రీలో టాప్ సింగర్..

ఆ అందాల సింగర్, బాలీవుడ్ స్టార్ బ్యూటీ నేహా కక్కర్. ఉత్తరాఖండ్ ప్రాంతానికి చెందిన నేహా కక్కర్.. కుటుంబంతో కలిసి ఢిల్లీకి మకాం మార్చింది. చిన్న వయసులోనే పాటలు పాడడం ప్రారంభించింది నేహా కక్కర్. చిన్నప్పటి నుంచే అనేక కచేరీలలో పాటలు పడింది. ఆమె సోదరి సోను కక్కర్‌తో కలిసి ఆలయాల్లో భజనలు, కీర్తనలు కూడా ఆలపించింది ఈ అమ్మడు. అయితే చిన్నవయసులోనే నేహా కక్కర్ కుటుంబం ఎన్నో ఆర్థిక సమస్యలను ఎదుర్కొంది. ఆమె తండ్రి రిషికేశ్‌లో తాను, తన సోదరి చదివిన పాఠశాల ముందు సమోసాలు అమ్మేవాడని గతంలో నేహా కక్కర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆ ఆర్థిక కష్టాల నుంచి బయటపడటానికి చాలా సమయం పట్టిందని తెలిపింది. ఇక ప్రస్తుతం నేహా ఆస్తుల విలువ రూ. 65కోట్లకు పైగానే ఉన్నాయని తెలుస్తుంది. నేహా కక్కర్ 2005 సంవత్సరంలో 'ఇండియన్ ఐడల్' సీజన్ 2 షోతో తన కెరీర్‌ను ప్రారంభించింది. ఆ తర్వాత, ఆమె అనేక బాలీవుడ్ పాటలు పాడింది. ప్రస్తుతం బీటౌన్ ఇండస్ట్రీలో టాప్ సింగర్‌గా స్థానం సంపాదించుకుంది. నెట్టింట కూడా ఈ ముద్దుగుమ్మకు భారీ ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ క్రేజీ ఫోటోలు, వీడియోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ ముద్దుగుమ్మ.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at **Sri Muktheswara Publications**, Plot No. 31, Mallikarjuna Nagar Colony, Sagar Ring Road, Bairamal Guda, Hyderabad-500079, Dist. Rangareddy, Telangana. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**